ఆంధ్రవిశ్వకళా
పరిషత్

0910

వేమన - సి. ఆర్. రెడ్డి

రచన

బంగోరె

894.8275
B 21

Blank page

1

Page missing

Page missing

Blank page



మైసూరు కళాశాలలో ప్రొఫెసరుగా పుంటున్నప్పటి
కట్టమంచి రామలింగారెడ్డి
'భారత అర్థశాస్త్రం,' 'కవిత్వతత్త్వ విచారం'
రచనాకాలం (1913–14) కూడా అదే

వేమన - సి. ఆర్. రెడ్డి

రచన :

బంగోరె



ఆంధ్ర విశ్వకళాపరిషత్తు

విశాఖపట్నం 530 003

5

1981 December 10

VEMANA – C.R. REDDY

By

Bangorey

Published by C.R. Reddy Centenary Celebrations Committee, Andhra University

Cover : G.K. Abburi

Price : Rs. 7/–

Printers : Andhra University Press

For Copies :

Deputy Director, Andhra University Press & Publications Waltair, Visakhapatnam 530 003

విషయసూచిక

వేమన–కట్టమంచివారు : ఆవుల సాంబశివరావు 9

ముందు మాటలు : బంగోరె 11

వేమనోపన్యాసాల నేపథ్యం 25

విద్యాప్రణాళికలో వేమన పడ్డ అవస్థలు : సి.ఆర్. రెడ్డిని
నడిపించిన చారిత్రక శక్తులు 39

C.R. Reddy's Letters 59

Letter to Sri Digavalli Venkata Siva Rao 72

Registrar's Letter 73

Syndicate Decisions on Vemana Lectures 75

వేమన గురించి సి.ఆర్. రెడ్డి ప్రస్తావనలు, ప్రసంగాలు :

Vemana, the reformer 83

పూర్వ కవి స్తుతి చేయని గోనబుద్ధుడు, వేమన 84

కవిత్వతత్వ విచారంలో వేమన 85

Celebration of Vemana's birthday 87

Highland Poetry of Vemana 90

Casteless society : Vemana 92

అనుబంధం : వేమూరి విశ్వనాథశర్మ జాబు 97

బిబ్లియాగ్రఫీ 101

Blank page

వేమన - కట్టమంచివారు

'వేమన' అంటే కట్టమంచివారికి ప్రాణం. ఎందుకని? అందుకు ముందుగా నాకు కనుపించే కారణం, ఈ ఇద్దరిలోను వున్న భావాల దగ్గరితనం. ఆనాడు వేమన, ఆధునికుల్లో రామలింగారెడ్డిగారు చూపిన భావ చైతన్యం ఒకే కోవకు చెందినవి. వందల ఏండ్లకు పూర్వమే వేమన అందించిన ఆలోచనలు ఈనాటికీ చాలా పదును గలవిగా కనిపిస్తాయి. అసలు మన దేశంలోని అలవాటే అది. ఆది నుండి భావ వైవిధ్యం, వైరుధ్యం మన సంస్కృతిలోని భాగాలు. ఆ బాటనే వేమన, ఆ తరువాత కొన్ని వందలఏండ్లు గడిచాక రామలింగారెడ్డిగారు నడిచారు. మనుషులను, సమాజాన్ని కదిలించే భావపరంపరను అందించి పోయారు.

మరో కారణం కూడా వుంది కట్టమంచివారికి వేమన యెడల అభిమానానికి. చాలాకాలం మరుగుపడివుండి, బ్రౌను మొదలైన భావుకుల ప్రయాసతో బయలుపడిన వేమన సాహిత్యం తెలుగువారికీ, భారతీయులకు గొప్ప ఉపకారం చేస్తుందని రెడిగారు నమ్మారు. ఆ సాహిత్య ప్రచారం మూలంగా సమాజంలో గూడుకట్టుకొన్న బూజు కొంతవరకు తుడవవచ్చునని ఆయనగారి ఆశ.

అదిన్నికాక వేమన సాహిత్యంలో తెలుగుతనం ఉట్టిపడుతుంది. తెలుగు పద్యరచనలో వేమన బాణి గొప్పది. దేశికవితకు అది ఒక ఒరవడినే దిద్దింది. అన్నిటినీమించి పండిత పామరుల నందరనూ అలరించి, ఆకట్టుకోగల రీతి, శైలి అందులో వున్నాయి. ఎంతటి జటిలమైన భావాన్నైనా, సుతారంగా, సుకుమారంగా

అందించగల నైపుణ్యం వేమనది. అందుకనే వేమన పద్యాలు చిన్నవారికి కూడా ఇప్పుడు పాఠ్యభాగాలైనాయి.

ఇవన్నీ రామలింగారెడ్డిగారిని ఆకట్టుకున్నా యనుకుంటాను. అప్పుడప్పుడే ఆరంభమైన వేమన ప్రచారం రెడ్డిగారి ప్రయత్నంతో బలపడింది. రెడ్డిగారు తలపెట్టింది : వేమన కవనం ద్వారా తెలుగువారిని వెలుగుబాటలో ప్రవేశపెట్టాలని. వారిలో ఆలోచనలు రేకెత్తించాలని. మూల విషయాలను సైతమూ నిశితంగా పరిశీలించేట్లు చెయ్యాలని. వీటికి తోడు తేటతెలుగు దేశికవిత మీద మోజు పెంచాలని.

వీటితో వేమనను గురించి కట్టమంచివారి కృషి విస్తృతమైంది. అవకాశం దొరికినప్పుడల్లా వేమనను తెలుగువారి ఆలోచనా పరిధిలోకి ప్రవేశపెట్టడానికి రెడ్డిగారు ప్రయత్నించారు. రాళ్లపల్లి మొదలైన పండితులచేత ఉపన్యాసా లిప్పించారు. తానుగా ఎన్నోమార్లు వేమనపై మాట్లాడారు. రాశారు. ఆకాశవాణి ద్వారా తెలుగు వారికి వినిపించారు. రెడ్డిగారి ఆ కృషిని యావత్తూ పదిలపరచాలని మా సంకల్పం. దాన్ని ఒక పుస్తకంగా కూడికరించి తెలుగువారి ముందు ఉంచాలని అనుకున్నాం.

దీనిమూలంగా రెండు ఫలితాలను ఆశిస్తున్నాం. ఒకటి, వేమన భావసరళికి ఉచితమైన స్థానం లభించడం ; రెండు, తెలుగువారిలో వికాసం పెంచాలని రామలింగారెడ్డిగారు పడిన తపన, చేసిన ప్రయత్నం విశదపరచడం.

అందుకే ఆంధ్ర విశ్వకళాపరిషత్తు నియమించిన సంపుం, కట్టమంచివారి శతవార్షికజయంతి సందర్భాన్ని పురస్కరించుకొని చిన్నదైనా, అమూల్యమైనదిగా భావించి, ఈ పుస్తకాన్ని పాఠకలోకం ముందు ఉంచుతున్నాం. ఇది అందరి ఆదరణకు పాత్రం కాగలదని విశ్వసిస్తున్నాను.

—ఆవుల సాంబశివరావు

ముందు మాటలు

గత సంవత్సరంన్నర కాలంలో వేమన గూర్చి నే నెరిగినంతలో నాలుగు పుస్తకాలొచ్చాయి—వొక పిహెచ్.డి. తీసినెత్తో కలుపుకొని. మన తెలుగు పత్రికల్లో యెంతో చర్చ జరిగింది. యెన్నో తర్జన భర్జనలు సాగాయి. సభలూ, సమావేశాలూ, గోష్టులూ జరిగాయి. యికపోతే ప్రపంచ సంస్థ 'యునెస్కో' వొక వెయిన్నిరెండునూర్ల వేమన పద్యాలను యింగ్లీషులోకి తర్జుమా చేయిస్తున్నది. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో వొకప్పటి విద్యార్థీ, యిప్పుడు కాలిఫోర్నియాలో ఆచార్యుడు డాక్టర్ జె.యస్.ఆర్.యల్.యన్. మూర్తి, మరొక అమెరికన్ కవీ కలిసి పకడ్బందీగా అనువాదంచేసి మెరుగులు దిద్దుతున్నారు. యునెస్కో తరపున యీ నూతన ముద్రణ త్వరలో వెలుగు చూడబోతున్నది.

మరచాను. 1980 యెప్రిల్‌లో మన రాష్ట్రప్రభుత్వం యేకంగా వేమన పరిశోధన కేంద్రా న్నొకదానిని హడావుడిగా యేర్పాటు చేసింది. ఆ యేడాది అక్టోబర్‌లో ప్రభుత్వం మారిందే తడవుగా ఆ సదరు కేంద్రం హఠాత్తుగా మాతబడింది. ఆ కేంద్రాన్ని మూసేసిన యీ ప్రభుత్వం మరుక్షణమే 'యోగి వేమన' సినిమా తీసిన వాళ్లకు ధన సహాయం చేస్తామని ప్రకటించి 'భేష్' అనిపించుకున్నది!

అప్పుడే ముగ్గురు నిర్మాతల పేర్లు వినవస్తున్నట్లు శ్రీ ఆరుద్ర చెప్తున్నారు. యీ సందర్భంలో ఆరుద్రగారు వొక ప్రశ్న వేస్తున్నారు. కొత్త వేమన సినిమాలు రావడం మంచివే కానీ, పాత చిత్రం మాటేమిటీ అంటున్నారు. కమలాకర

కామేశ్వరరావుతో కలిసి, కె.వి. రెడ్డి 'యోగి వేమన'కు రాసిన స్క్రీన్‌ప్లే చాలా వుత్తమమైంది గనుక, చిత్ర నాటికా రచన శిక్షణలో దాన్ని పాఠ్యచిత్రంగా యెన్నుకోదగ్గ విశిష్టత కలది గాబట్టి, కొత్త వేమన చిత్రానికి సహాయం చేసేముందు పాత వేమన చిత్రం పాడైపోకుండా చూడడం ప్రభుత్వ ధర్మం కాదా అని శ్రీ ఆరుద్ర ప్రశ్న.

యిటువంటి తరుణంలో వేమనపై మరొక పుస్తకమా అనిపించవచ్చు. ముందుగా వొక మాట స్పష్టం చేయడం మంచిది. యిది అచ్చంగా వేమన గూర్చి సరికొత్త గ్రంథమేమీ కాదు. యీ పుస్తకంలో నాయకుడు వేమన కాదు. సి.ఆర్. రెడ్డి. 1928 లో ఆంధ్ర విశ్వవిద్యాలయంవారి వేమనోపన్యాసాల యేర్పాటు వెనుకగల నేపథ్యాన్ని వివరిస్తూ, ఆ నేపథ్యంలో నాయకుడుగా వున్న సి.ఆర్. రెడ్డి – యిది ఆయన శతజయంత్యుత్సవ సందర్భం గాబట్టి – వేమన గూర్చి ఆయన చెప్పినవీ, రాసినవీ చేర్చి వొక సంకలనంగా తీసుకురావడమే యీ పుస్తకం ధ్యేయం.

తెలుగు పండితలోకం వేమన గురించి నోరు కట్టేసినట్లు, వొక రకమయిన మూగతనం వహించిన దశలో – ఆయన్ను, ఆయన కవిత్వాన్ని, సందేశాన్ని గుర్తించి, అభిమానించే వర్గం వొకటి ఆవిర్భవించడానికి తోడ్పడిన sociology నీ, ఆ క్రమంలో వుత్పన్నమైన సాంఘిక–సాహిత్య శక్తులనూ పరిశీలించడానికి యీ చిన్న గ్రంథంలో వొక చిన్న ప్రయత్నం జరిగింది. యిందులో యే మేరకు కృతకృత్యుణ్ణయ్యానో పాఠకులే చెప్పాల.

వేమనకు సంబంధించి సి.ఆర్. రెడ్డి రాళ్లపల్లికి రాసిన జాబులు వెలుగులోకి రావడంతో – ఆంధ్ర విశ్వవిద్యాలయం చేత ఆ రోజుల్లో యేర్పాటైన వేమనోపన్యాసాల నేపథ్యాన్ని అర్థం చేసుకోడానికి కొత్త ఆధారాలు దొరికినట్లయింది. జరిపిన తవ్వకాల్లో దొరికిన జాబుల్లోనుంచి, చరిత్ర శకలాలు వెలికితీసి అన్వయపరచేందుకు ప్రయత్నించడం ఆలవాటైనవాణ్ణి గనుక, యీ జాబుల్ని పట్టుకుని ఆరాలు తీస్తుంటే స్ఫురించిన యితివృత్తంతో కొంతకాలం కుస్తీ పట్టవలసివచ్చింది.

రాళ్లపల్లికి రాసిన యీ జాబులు బయటపడ్డ తర్వాత యేదో పెద్ద 'డిస్కవరీ' చేసినట్లు వూగిపోయాను. వొక్క వేమన గూర్చి, వొక్క రాళ్లపల్లికి సి.ఆర్. రెడ్డి యిన్ని జాబులు రాస్తే, మరెన్ని విషయాలపైన, మరెందరికి ఆయన మరెన్ని జాబులు రాసుండాలి – అనే ప్రశ్న యెదురై నన్ను వుక్కిరి బిక్కిరి చేసింది. రాళ్లపల్లి ప్రాణప్రదంగా దాచిపెట్టి వుండబట్టి యీ సి.ఆర్. రెడ్డి జాబులు దొరికాయి. మరి సి.ఆర్. రెడ్డికి రాళ్లపల్లి జవాబులుగా రాసిన జాబులు సంగతేమిటని కూపీలు

తీయక తప్పలేదు. ఆయన ఆస్తిపాస్తులకు వారసులైన బంధువుల యిళ్లకు కాలికి బలపం కట్టుకుని తిరిగాను. దొరకలేదు. కానీ కొత్త జాబులు మరికొన్ని కనుతగిలాయి.

ఢిల్లీలోని నెహ్రూ మెమోరియల్ లైబ్రరీలో సి.ఆర్. రెడ్డి 'పర్సనల్ పేపర్స్' వున్నాయని తెలిసి అక్కడకీ వెళ్ళాను. అక్కడా రాళ్లపల్లివి దొరకలేదు. అయితే మాత్రమేం? ఒక పెన్నిధే యెదురైంది. సి.ఆర్. రెడ్డి లోతులు సాక్షాత్కారమై నట్లయింది. ఆధునికాంధ్ర సాంస్కృతిక చరిత్ర పరిశీలనలో యీ పెన్నిధికి గల ప్రాధాన్యం అర్థమైంది. దాదాపు 150 ఫైళ్లు – కొన్ని వేల పేజీల అక్షర జగత్తున్నది అక్కడ—సి.ఆర్. రెడ్డికి సంబంధించి. అంతేకాదు. ఆంధ్ర (దిన) పత్రిక ఫైళ్లు ఆదినుంచీ వున్నాయి. మైక్రోఫిల్మ్‌లలో పదిలపరచి పెట్టారు. కృష్ణాపత్రికలు కూడా. యిక ఢిల్లీలోనే నేషనల్ ఆర్కైవ్స్‌లో గోపాలకృష్ణ గోఖ్లే పేపర్స్‌లో సి.ఆర్. రెడ్డి రాసిన జాబులు అపురూపమైనవి కొన్ని బయటపడ్డాయి.

ఆంధ్రుల చరిత్ర, సాహిత్యం, సంస్కృతి – వీటిల్లో పరిశోధించే విద్యార్థికి యింతకంటే నిధులు యెక్కడ దొరుకుతాయి? యింతకాలంగా వీటి నెందుచేత యెవరూ చూళ్లేదు అనిపించింది. యీ తన్మయత్వంలో శిఖరమెక్కిపోతున్న దశలో – ఆంధ్ర విశ్వవిద్యాలయానికి కొత్తగా వైస్‌ఛాన్సలరైన శ్రీ ఆవుల సాంబశివరావుగారు, యీ విద్యా సంస్థకు ఆదిపురుషుడైన సి.ఆర్. రెడ్డిపై సమగ్ర పరిశోధన చేయించి, వారి రచనలన్నిటినీ సేకరించి, క్రోడీకరించి ప్రకటించే కార్యక్రమాన్నొకదానిని యేర్పరచి, కట్టమంచివారి శతజయంతి కమిటీ పక్షంగా నన్నీ పనికి నియోగించినందు వల్ల నాకీ మహదవకాశం లభించింది. యీ జూలైలో వచ్చి చేరిన రోజున – సి.ఆర్. రెడ్డి శతజయంతి ప్రచురణల పరంపరలో యిది మొదటిదిగా రావాలని కూడా ఆయన ఆదేశించడం నన్ను మరింత ప్రోత్సాహపరిచింది. అట్లా తయారైన గ్రంథమిది.

యీ సందర్భంలో ప్రత్యేకించి చెప్పుకోవలసిన వారు యిద్దరున్నారు. ఒకరు మట్టమరాజు అశ్వత్థనారాయణగారు. బెంగుళూరులో కాలేజి లెక్చరర్. హైదరాబాదులో ప్రభుత్వంవారి వేమన పరిశోధన కేంద్రం స్పెషలాఫీసర్‌గా నేనవస్త పడ్తున్న రోజుల్లో, ముఖ పరిచయమైనా లేనప్పుడు, కాకితో కబురంపినట్లు ఒక్క జాబుముక్క రాయగానే, నా దాహం గమనించి యిందులో వున్న సి.ఆర్. రెడ్డి జాబుల్ని వెతికి పంపించి యెంతగానో తోడ్పడ్డారు. రెండోవారు రాళ్లపల్లి కుమారుడు శ్రీ ఫణిశాయిగారు. తన తండ్రికి రాసిన జాబుల్ని జెరాక్స్ తీసుకోవడానికి దయతో అంగీకరించారు. వీరికి కృతజ్ఞతలు చెప్పుకోపడం నా విధి. వేమన గురించి రాసిన

జాబులే గాక, యితర విషయాలపై వున్నవి కూడా యిందులో చేర్చడం జరిగింది, మరో ప్రత్యేక సందర్భానికి వాయిదా వేయలేక. పాఠకులు గమనించ ప్రార్థన.

* * *

యీ శతాబ్దిలో వేమనను అకడమిక్‌గా వెలికి తీసుకురావడంలో, శ్రీ నార్లగారు అన్నట్లు, సి.ఆర్. రెడ్డి ప్రథముడే కావచ్చు. అతి ముఖ్యుడే కావచ్చు. అయితే మరి యితరు లెవరూ రంగంలో లేరనుకోవడం పొరపాటే అవుతుంది. పండిత అక్కిరాజు వుమాకాన్త విద్యాశేఖరులు ప్రవేశపెట్టిన సిద్ధాంతం, లేదా దృక్కోణం బలమైందిగానే కనపడ్తుంది. వేమనను ఒక బలమైన protestant గా భావిస్తూనే, హిందూమతం తాలూకు ప్రధానమైన తత్వధారలో యిమిడ్చుకోడానికి యత్నించాడు వుమాకాన్తం. వేమన ప్రాధాన్యత గూర్చి, relevance గూర్చి అప్పటికి మునివారికి గల అవగాహనలో యిదొక మౌలికమైన భావరేఖ.

యేదో పరాయిదేశపు భావన నుంచి, విదేశీ సిద్ధాంతజాలం నుంచి, యింగ్లీషు చదువుల నుంచి ప్రేరణపొంది సంఘ సంస్కరణోద్యమాల్ని నడపవలసిన అవసరం లేదంటూ, శుద్ధ దేశీయులైన వేమనాదుల భావసరళి నుండిగాక, వంగీయమైన 'బ్రహ్మోయిజం' నుండి వుత్తేజితుడై వీరేశలింగం పంతులు తెలుగు గడ్డమీద సంఘ సంస్కరణోద్యమ బావుటా యెగరేసినందుకు ఆయన్ను తప్పు బట్టాడు వుమాకాన్తం.

తాత్వికబలం దండిగా వున్న వేమన పద్యనిధుల నుండి మన ఆధునిక ఆంధ్ర సంస్కర్తలు వుత్తేజితులై కృషిసాగించి వుంటే, ఆ సంస్కరణ బీజాల వ్యాప్తి మరింత సులువుగా, మరింత బలంగా, మరింత విరివిగా జరిగి వుండేదని ఆయన 1922లో సూచించిన ఒక సిద్ధాంతం. యిది విడ్డూరంగా తోచవచ్చు. యెందుకంటే, చరిత్ర గమనం అనేది యెప్పుడు కూడా మనం సంభావించినట్లుగా సరళరేఖలో సాగదు. మనం నిర్దేశించిన రీతిలోనే చరిత్ర శక్తులకు ప్రేరణలు పుట్టుకు రావు. చరిత్ర పనిచేసే తీరు యెప్పుడు కూడా సంకీర్ణంగా సంక్లిష్టంగా వుంటుంది. పలానా తావు నుంచి గాకుండా వేరే దిక్కునుండి ప్రేరణ పొందడానికి కూడా చారిత్రక కారణం ఒకటి వుంటుంది. దాన్ని పరిశీలించి పట్టుకున్నప్పుడే చరిత్ర అంతరార్థం ద్యోతకమవుతుంది.

యేమైనా వుమాకాన్తం ప్రవేశపెట్టిన యీ జాతీయభావస్రవంతి సిద్ధాంతానికి—Vemana is the poetic anticipation of Ramakrishna Paramahamsa—అని సి.ఆర్. రెడ్డి 1948 నాటి రేడియో ప్రసంగంలో చెప్పిన వాక్యం ఒక విధంగా ప్రతిధ్వనేమో అనిపిస్తుంది.

తెలుగులో విప్లవ వారసత్వాన్ని వేమన నుంచి చెప్పుకోవాలన్న శ్రీ కొల్లా వెంకయ్యగారి మాటకు 'రెడ్ శాల్యూట్' చేస్తూ—వీరేశలింగం, గురజాడ, గిడుగులతో గాకుండా, వేమనతో ఆంధ్ర పునర్వికాసం మొదలైందనీ, వేమన ధ్వజాంకితంగా విప్లవించమనీ కోరుతున్న "విశ్వదాభిరామ వినుర వేమ" (1981) గ్రంథకర్త శ్రీ త్రిపురనేని వెంకటేశ్వరరావు వాక్యం కూడా యీ తానులోని పోగు గానే భావించవచ్చునా ?

'ఆర్థిక సాంఘిక సమూల సంస్కరణానికి, భావవిప్లవానికి పూర్ణమైన పూర్వోదాహరణంలేని మూలపురుషుడైన వేమన్నను జెండా మీదికి తీసుకొని, వేమన ధ్వజాంకితంగా విప్లవించడానికి మారుగా'—కొన్ని అపశృతుల వంటి సూత్రీకరణలు అభ్యుదయ వాదులనబడుతున్నవారి నుండి వినరావడం విషాదకరం అని అయన విస్పష్టంగానే తన గ్రంథంలో పేర్కొనడం వుమాకాన్తం సిద్ధాంతానికి ఆధునిక నరళిలో భాష్యం చెప్తున్నట్లుగా భావిస్తున్నాను.

యిక వంగూరి సుబ్బారావు, వేటూరి ప్రభాకరశాస్త్రి, బండారు తమ్మయ్య, వేమూరి విశ్వనాథశర్మవంటివారు వేమన స్థల కాలాదులగూర్చి, తత్వ ధోరణులను గూర్చి ఆరోజుల్లో చేసిన చర్చ తక్కువైందేమీకాదు. ప్రత్యేకించి విశ్వనాథశర్మ సిద్ధాంతాలు సి.ఆర్. రెడ్డిని బాగా ఆకట్టుకున్నట్లే అనుకోవాలి. లేకుంటే రాళ్లపల్లిని పదేపదే ఆయనతో సంప్రతించమని కోరి వుండడు. సి.ఆర్. రెడ్డి పోడుబడలేక రాళ్లపల్లి విశ్వనాథశర్మకు జాబు రాయగా, ఆయన రాసిన సుదీర్ఘమైన జవాబు అంతా మనకు లభ్యం గాకపోయినా మొదటి రెండుపేజీలూ ఆఖరువీ లుప్తమైపోగా మిగిలిన 4 పేజీలు మాత్రమే రాళ్లపల్లి యింటిలో లభించాయి. యీ దొరికిన లేఖా ఖండికను బట్టి వేమన గురించి ఆయన సిద్ధాంతాలేమిటో, రాళ్లపల్లి తన వేమనోపన్యాసాల్లో వాటిని యెట్లా వినియోగించుకున్నాడో తెలుసుకోడానికి వీలవుతుంది గనుక దాన్ని ప్రత్యేక అనుబంధంగా ప్రకటించడం జరిగింది. విశ్వనాథశర్మ విషయం వచ్చింది కాబట్టి యిక్కడే వొక విషయం చెప్పుకోవాల. వీరి జాబును కేవలం వొక ఫుట్‌నోట్‌లో యిరికించి చెప్పిన రాళ్లపల్లి—యీ విశ్వనాథశర్మ ఆంధ్రదినపత్రిక సారస్వతానుబంధాల్లో వంగూరు సుబ్బారావు వేమన గ్రంథాన్ని సమీక్షిస్తూ ప్రకటించిన సీరియల్ వ్యాసపరంపరను ప్రస్తావించ లేదంటే బహుశా వాటిని ఆయన చూడలేదనుకోవాల. ఆయన తర్వాత వచ్చిన వేమన పరిశోధకులూ చూడలేదనుకోవాల. చూచివుంటే, వేమనకు సంబంధించిన జాగ్రఫీ విషయాల్లో అనంతపురం 'కటారుపల్లె' తోబాటు మార్కాపురం దగ్గరున్న బేచరాకు గ్రామం కటారుపల్లె కూడా కాస్త వెలుగులోకొచ్చి వుండేది. బండారు తమ్మయ్య వొక్కరు మాత్రం తన గ్రంథంలో విశ్వనాథశర్మ రెండు వ్యాసాలనే గానీ మూడోదాన్ని

(ఆంధ్రపత్రిక దుందుభి మార్గశిర బహుళ 1, 1922 డిసెంబర్ 16 తేదీ) ప్రస్తావించ లేదు. దాని కింద సశేషం అని వుంది కాబట్టి వేమనపై యింకా యెన్ని వ్యాసాలు రాశాడో ఆయన!

* * *

వేమనను ఆనాడు కవిగా గుర్తించడానికి యే ప్రతికూలాలైతే పనిచేశాయో, నేడు కూడా అటువంటివే మరో రూపంలో వ్యక్తమవుతున్నాయంటే వేమనపట్ల మన అవగాహన పరిమితిని పట్టిస్తున్నాయి. వుదాహరణకు ఒక వారపత్రిక (16-10-81) లో ఒక సంపాదకుడు వినిపించిన వాక్యాలు చదువుతారా?

> "కవితా సంకలనాన్ని వేమన పద్యాలతో ప్రారంభించడం చాలా అనవసరం. తెలుగు కవిత్వాన్ని సూక్తులు చేప్పేవారు, నీతులు చెప్పేవారు, తత్వాలు చెప్పేవారు, కథలు చెప్పేవారి నుంచి రక్షించుకోవాల్సిన అవసరం యెంతైనా వుంది."

—అని అన్నారంటే, కవిత్వాన్ని కొలిచే ఆధునికమైన పనిముట్లేవో తనవద్ద వున్నాయని భ్రమ కల్గిస్తూ, వేమన పద్యాల్లోని సంఘ విమర్శను, మత విమర్శను, మూఢాచారాల విమర్శను గడుసుగా దాటవేస్తున్నట్లనుకోవాల తప్ప మరొకటి కాదు.

సంప్రదాయంగా చెప్పుకునే మన పాత లాక్షణిక కవిత్వ నిర్వచనాల పప్పు దినుసులు వేమన దగ్గరకొచ్చేసరికి సరిగా వుడకవు. కవిత్వ కొలబద్దలు కొత్తవి కావల్సివుంటాయి. అందుకేనేమో "విశ్వదాభిరామ వినుర వేమ" గ్రంథకర్త త్రిపురనేనివారు వేమన కవిత్వం 'వార్తా కవిత్వం' అని ఒక నూతన నిర్వచనం చేసి చర్చించవలసి వచ్చింది.

> "వేమన కవిత్వం గాలి వంటిది. అది చూడని చోటు లేదు. దొరకని తావు లేదు. కావుననే అందరును నుపయోగింపక తీరదైనను అతనిని పిలిచి మహాకవి యని మర్యాద చేయుట కెవరికిని కాబట్టక పోయినది—అని అనంతకృష్ణశర్మగారు రమారమి యాభై యేళ్ల కిందట ఆక్రోశించారు. వేమనగారిని పిలిచి పీట వేసినది కట్టమంచివారు. మహాకవి యని మర్యాద చేసినది శర్మగారే."

—అని ఆరుద్రగారంటున్నారు. 'వేమన–రాళ్లపల్లి' వ్యాసంలో శ్రీ ఆరుద్ర యింకా యిట్లా రాశారు:

"రాళ్లపల్లివారు వేమనపై చేసిన యేడు వుపన్యాసాలు పరిశోధనకు తగినంత వైశాల్యం కలవే. శర్మగారు వొక్కొక్క విషయంపై చాలా విపులంగానే చర్చించారు. అయితే యింతటి కూలంకష విమర్శ చేసి శర్మగారు తేల్చిన విషయాలు మూడే మూడు: (1) వేమన కాల దేశములు నిశ్చయముగా చెప్ప వీలులేదు. (2) అతని సిద్ధాంతములు నికరముగా యేర్పరుప వీలుకాదు. (3) వేమన పద్యాల అచ్చుప్రతు లందలి పాఠములు గూడ నింకను విమర్శింప వలసియున్నది...

"మౌలికమైన ప్రప్రథమ పరిశోధన అంత విపులంగాచేసి శర్మగారు నాకే తృప్తిగా యీ కార్యము నెరవేర్చలేక పోయితిని—అని పీఠికలో రాస్తే అది వారి వినమ్రతను మాత్రమే గాక విషయంలోని వాస్తవ పరిస్థితిని ప్రకటించడమే. తగిన సహాయసంపద లేకపోవడంవల్ల అది నెరవేరలేదని శర్మగారు 1928 లో చెప్పారు. రమారమి యాభై యేళ్ల తర్వాత శర్మగారు చెప్పిన మూడు చిక్కులు విప్పిన పుస్తకం వొక్కటీ రాలేదు.

"శర్మగారు వేమన మతం గురించి అక్కడక్కడ కొన్ని అభిప్రాయాలు వెలిబుచ్చారు. వీటిని ఆధారం చేసుకుని వేమన దర్శనాన్ని శర్మగారు విపులంగా చర్చించారు. వేమనది అద్వైతం కాదు. వేమన వేద ప్రామాణ్యాన్ని అంగీకరించలేదు. అద్వైతం వప్పుకుంటుంది. వేమనగారు బ్రాహ్మణాధిక్యతను యీసడించారు. ఆంధ్ర బ్రాహ్మణులలో ముక్కాలు ముప్పీసం అందరూ అద్వైతులే అంటూ శర్మగారు వేమనగారిని 'వొక రకం అద్వైతి' అన్నారు. 'సర్వ దర్శన సార సంగ్రహం' చెప్పేనే నమ్మి అప్పు చేసియైనను నేయితాగి చావవలయునని నిశ్చయించిన సుకుమార బుద్ధులు చార్వాకులు అని శర్మగారి వంటి వుదార బుద్ధులే ఆనాటి 'మత ధర్మముల స్థితి' గురించి యిలా అవగాహన చేసుకున్నప్పుడు, వేమనగారు లోకాయతికుడు, చార్వాకుడు గాక, 'వొకరకం అద్వైతి' గానే కనపడతాడు. యీనాడు భారతదేశంలోని ఆదిమ భౌతికవాదం గురించి, నాస్తికత్వం గురించి యెన్నో పరిశోధన గ్రంథాలు వెలువడ్డాయి. వేమన వంటివారు వొక్క దక్షిణాది ప్రాంతమునే గాక, బెంగాలులో కూడా వున్నారు. చైనాలోని టావో మతస్థుల గీతాలు కూడా వేమన పద్యాలలాగే వుంటాయి. టావో మతం దేహవాద మతం. వేమనగారిది అదే. యీ నూతన పరిశోధనల సాయంతో వేమనగారి మతాన్ని నిర్ణయించాలి."

తదాదిగా ఆరుద్రగారు తమ 'వేమన్న వేదం' శీర్షికలో యీ విషయాలను

అక్కడక్కడా స్పృశిస్తూనే వస్తున్నారు. త్వరలోనే తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయంవారు ప్రకటించబోతున్న శ్రీ ఆరుద్ర వేమనోపన్యాసాలలో యీ 'నూతన పరిశోధనల'ను చవిచూడవచ్చునా? వేచి చూద్దాం. యీ రాబోయే వేమనోపన్యాస గ్రంథం కోసం యెందుకు యెదురు చూడాలన్నానో మరో కారణం కూడా వుంది. వేమన చిత్రాన్ని యింతవరకూ అనేకులు ముద్రించారు. ఆ వేమన చిత్రాన్ని తంజావూరు లైబ్రరీలో స్వయంగా చూశానని చెప్పినవారిలో బహుశా సి.ఆర్. రెడ్డి ప్రథముడు. యీ బొమ్మ గురించి రాళ్లపల్లికి వొక లేఖలో రాశాడు కూడాను. అయితే యీ వేమన బొమ్మ అసలు వేమనది కాదని వొక యిటీవలి గోష్ఠిలో శ్రీ ఆరుద్ర వొక చిన్న బాంబు పేల్చారు. అంతేకాదు. అంతకంటే వివరాలు ఆ సభలో చెప్పడానికి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంవారి వుపన్యాసాల కాపీరైట్ అడ్డు అని అన్నారు గనుక.

యిక్కడే మరొక్క విషయం: హైద్రాబాద్, స్టేట్ మ్యూజియమ్‌లోని ప్రాచీనమైన వొక అయిదు సంపుటాల సచిత్ర రామాయణ ప్రతి తాలూకు ప్రతి సంపుటం కింది భాగాన తమిళ లిపిలో కనిపించే 'వేమన భక్తజన సభై, చెన్నై,' పైన యింగ్లీషు లిపిలో 'పి. సింగారవేలుశెట్టి' అనే రబ్బర్ స్టాంప్ ముద్రలు యే చరిత్రను ఆవిష్కరింప జేస్తాయో పరిశోధించ వలసివుంది (ఆంధ్రా పెయింటింగ్స్ ఆఫ్ రామాయణా, జగదీశ్ మిత్తల్, అం.ప్ర. లలిత కళా అకాడమీ ప్రచురణ, హైద్రాబాద్, 1969). బహుశా యే 19 శతాబ్ది చివర్లోనో చెన్నపట్నంలో వెలసిన యీ 'వేమన భక్తజన సభ,' తమిళ ప్రాంతంలోని తంజావూరులో లభ్యమైన వేమన బొమ్మ అని చెప్పబడే చిత్రం—యే వేమన ప్రతిబింబాలు?

ఆరుద్రగారు మూడు చిక్కులే చెప్పారు. 'విశ్వదాభిరామ వినుర వేమ' మకుటం విషయంలో "సహజమైన యర్థము దీని కిదివరకు లభింపలేదు. యికముందు లభించునను యాశయును నాకు లేదు. దీని కర్థమే లేదనుకొని యింతటితో నూరకుండుట మేలు"—అని రాళ్లపల్లి యెదుర్కొన్న నాలుగో చిక్కు విషయం ఆరుద్రగారు ప్రస్తావించలేదు.

యీ నాలుగు చిక్కుల విషయంలో కనీసం రెండు మూడింటినైనా విప్పడానికి ప్రయత్నించిన గ్రంథం త్రిపురనేనివారిది. రాళ్లపల్లితో అడుగడుగునా విభేదిస్తూ, విభేదిస్తున్నానని చెప్పుకుంటూ, యీ చిక్కుసమస్యలను పూర్తిగా నూతనమైన దృక్కోణంతో విడమర్చిన గ్రంథం ఆయనది. మూరు ఆరేడు సంవత్సరాలపాటు రాస్తూ, ముద్రిస్తూ వచ్చిన పుస్తకం కాబట్టి రచనారీతి దెబ్బతిన్నది. కొన్ని political overtones కూడా వచ్చిచేరాయి. విషయ వర్గీకరణలో లోపాలు,

భాషలో తిరకాసులతో బాటు అక్కడక్కడా అహంభావ ధోరణులు చోటుచేసుకున్నా, వేమన పద్యాలను, పాఠాంతరాలను తాత్విక దృష్టితో పరామర్శ చేసిన పరిశోధకుడు శ్రీ త్రిపురనేని. వేమన వీరాభిమానంలో పడిపోయినట్లు రచనా సరళిని బట్టి అనిపించినా, ఆయన తీర్మానాలతో యేకీభావం లేని వారిలో కూడా—వేమన తాత్విక మూలాలను గురించి ఆయన చేసిన చర్చ కొత్త ఆలోచనలను, పూర్తి కొత్త ఆలోచనలను లేవదీసుంది.

విశ్వదాభిరామ మకుటాన్ని చర్చించడానికి పూర్తి అధ్యాయమే వెచ్చించారు. వేమన జీవితంతో అన్వయం కుదిరేటట్లు, ముఖ్యంగా పెక్కు మజిలీలతో వేమన చేసిన తత్వయాత్ర, 'ఫిలసాఫికల్ లాంగ్ మార్చ్'ని సూచిస్తూ తాత్వికమైన అర్థాన్ని సాధించడానికి ప్రయత్నించారు. నాగార్జునుని శూన్యవాదపు తలపులకు వేమన పద్యాలలో కొన్నిటికి గల బాంధవ్యాన్ని తెచ్చి చూపారు.

సి.ఆర్. రెడ్డి, ముఖ్యంగా రాళ్లపల్లి సిద్ధాంతాలతో తాను యెక్కడ విభేదిస్తున్నాడో దాపరికం లేకుండా వాచ్యంగా తన గ్రంథంలో పెక్కుచోట్ల చెప్పుకున్నారు త్రిపురనేనివారు. తన సత్తా చూపుకున్నారు :

"రాళ్లపల్లివారిని విడుపు లేకుండా విమర్శించినట్లయింది. అక్కడకీ సంగ్రహించి చెప్పాను.... రాళ్లపల్లి మీద దేశంలో అభిమానం, గణ్యతా చాలా వుంది. వేమన విషయంలో వారి మాటే మాట — మరొకరి మాట లేదు అన్నంత స్థితి యేర్పడింది. యితరుల్ని చదవక వారినే చదివితే అదే అభిప్రాయం మరి. అలాగా నేను విశ్వసించినవాణ్ణే నిజంగా. కానీ యేం చెయ్యను ? ఆయన వేమనను చదివాను. విభేదించాను. విభేదించడం కాదు. వారి ధర్మభంగాన్ని కనుగొన్నాను. వారిని మరల మరల చదవగా, ఆయన యితరుల కృషిని తనది కాదని స్పష్టం చేయకుండా, సమ్మోహజు చేస్తూ, వారి నొక్కొక్క దగ్గర చురకబెట్టుతూ, పై చేయి దీసుకుంటూ, కొందర్ని తొక్కేస్తూ, యింకా వింతలు చేస్తూ రామలింగారెడ్డి 'బ్లూ ప్రింట్' మేరకు వుపన్యసించి ఆ మాట దాచివేసి సొంతమని బాహాటించడం ఆయనలో ధర్మభంగం. సొంత పరిశ్రమ లేకుండా యితరుల శ్రమని మాటకారితనంతో కేవలం తన దనిపించుకోవడం నేరం అనుకున్నాను. మన పాతలంచనాలు, అభిమానాలు కాసేపు అవతలబెట్టి నిర్మొగమాటంగా నిజానిజాలకై చూడమని మనవి చేస్తున్నాను"—అన్నారు.

"తెలుగుదేశమందును అరవదేశమందును వేమన తిరిగినట్లు కానవచ్చు

చున్నదే కాని, కన్నడుల సహవాస మతనికి లభించెనని స్పష్టముగా చెప్ప వీలులేదు."

—అని రాళ్లపల్లి చెప్పిన వాక్యాన్ని యెన్నో సాక్ష్యాధారాలతో పమ్ముచేయడానికి ప్రయత్నించాడు. 'వేమన కన్నడము నలుగడలు కలియ దిరిగినాడని' రుజువులు లాగారు. వేమనకు "పుస్తకజ్ఞానము యించుమించు సున్న, అని పొక మిత్ సృష్టించినవాడు రామలింగారెడ్డి. వ్యాప్తి చేసినవాడు రాళ్లపల్లి...రాళ్లపల్లి – రామలింగారెడ్డి పెట్టిన మత్తు అటువంటిది"—అన్నాడు.

యీయన చర్చ యీ ధోరణిలో సాగగా, యీయన ప్రధాన సిద్ధాంతాలు వేటితోనూ యేకీభావం కుదరని 'విరసం' కార్యదర్శి శ్రీ త్రిపురనేని మధుసూదనరావు వాటిని సమూలంగా విమర్శించి తూర్పారపట్టడానికి వుద్యుక్తులయ్యారు. వేమనను పట్టుకుని 'వ్యాపారస్తుల కవి' అని అనగలిగిన మార్క్సిస్టు తార్కికుడు శ్రీ మధుసూదనరావు 'అరుణతార'లో ప్రకటిస్తున్న సీరియల్ 'పోలెమిక్స్' వ్యాసం యిది రాసేనాటికి యింకా పూర్తి కాలేదు మరి.

యిక, 'అనంతకృష్ణశర్మగారు వున్నదాని కన్నా యెక్కువ పూహిస్తారని నాకో అనుమానం' అంటూ ; వేమన అచ్చంగా పొక మనిషేనా అనే భావం వచ్చేట్లుగా చేకూరి రామారావుగారు (1979) వేమన గూర్చి పొక కొత్త తరహా ఆలోచనను నిర్విచారణగా సైలెంట్‌గా 'వేమన పద్యాలు పొక సంప్రదాయం' అని చెప్పేసి తప్పుకున్నారు.

పోతే, కె.వి. రమణారెడ్డిగారంటున్నారు చూడండి (1980–81) :

"...వేమనను మెచ్చిన రామలింగారెడ్డి అదే రాళ్లపల్లివారి చేత వుపన్యాసా లిప్పించి, వేమన యెరుగని తత్వాలనూ పైత్యాలనూ అంటగట్టించేందుకు పరోక్షంగానైనా కారకుడయ్యాడు. వేమన గురించిన సదవగాహనకు రాళ్లపల్లిది రాళ్లకట్ట లాంటి వ్యాఖ్య.. పొకడు పుట్టిన కులం, దాని సంస్కారం—వీటిని బట్టి రాళ్లపల్లిని సత్వగుణప్రధాన విమర్శకుడని, సి.ఆర్. రెడ్డిని రజోగుణప్రధాన విమర్శకుడని కొందరు వర్ణించారు. మేలు, తామసు డనలేదు రెడ్డిని, తాపసి అనలేదు శర్మను...మొత్తానికి ఆయనిది చాలాపరకు వెనక చూపే...విస్సన్న చెప్పిందే వేదమైతే రాళ్లపల్లి చెప్పిందే సద్విమర్శ...రాళ్లపల్లి మెత్తని పులి..."

మాజీ దిగంబరకవి శ్రీ జ్వాలాముఖి పొకరున్నారు. తన మహోపన్యాసంలో ప్రేక్షకుల నుండి చప్పట్లు ఆశించి చేసిన నిర్బాధ్యతా వుద్ఘాటనల్లో భాగంగా పరిగణించాల్నో లేదో కానీ ఆయన 1981 మే లో వేమనగూర్చి తమ అవగాహన తెలియజేస్తూ చెప్పిన వుపన్యాసానికి యే పాటి విలువ వున్నా—అందులో మార్క్సిస్ట్ పడికట్టురాళ్ల గలగలలతో దొర్లిన యీ క్రింది వాక్యాలు గమనించదగ్గవి :

"ముఖ్యంగా బ్రౌను మనల్ని దారి తప్పించాడు. యే విధంగా అంటే యీ socio-economic development.....ముఖ్యంగా వేమన కాలంలో—16, 17 శతాబ్ది కాలంలో ఆనాటి మత సంఘటనలు కాదు; అవి అసలు జరగడానికి కావలసినటువంటి ఆర్థికమైన పునాదులు యేమిటి? యీ విషయాన్ని వివరించడంలో తను చెయ్యాలిసినంత ప్రయత్నం చేయలేదు....కాబట్టి వలసాధిపత్యానికి యే మేరకు యేది అవసరమో బ్రౌను ఆ పనిని ఆ మేరకు చేయించుకు వెళ్ళాడు. ఆ వరసలో వున్నటువంటి కట్టమంచి రామలింగారెడ్డి ఆయన కొలువును పూరించాడు. 'పసిడిగలవాని బానిస కొడుకులు' లాగా పనిచేశాడు. చాలా damaging అనుకోవచ్చు. చదివితే మీకే కనిపిస్తుంది. మార్క్స్ ఒకసారి హెచ్చరించాడు : Intelligentsia of the world – if they are not conscious of the world, they are the statesmen of the rich—అన్నాడు. తమకుతాము మేధావుల మనుకొనేవాళ్లు హృదయంలో చైతన్యవంతులు కాకపోతే వారు సంపన్నవర్గాల బానిసలుగా పని చేస్తారు—గుమాస్తాలుగా పని చేస్తారు."

బ్రౌన్ చెయ్యలేదన్న జ్వాలాముఖిగారు యిన్నేళ్ల తర్వాత తనేమాత్రం బాధ్యత తెల్సుకుని ఆ బాపతు ప్రయత్నం యే పిసరంతైనా చేశారో ఆయనకే తెలియాల. చిల్లర మల్లర విసుర్లకేమి గానీ—ఆఖరుగా ఒకమాట చెప్పుకోవాల.

కాళ్లపల్లి ఆనాటి ఆక్రోశం నేటికీ ఆక్రోశంగానే మిగిలిపోవడం మన తెలుగు సాహిత్య పరిశోధన స్థితిగతులకు నిదర్శనగా పరిగణించ వలసివుంటుంది. ఆయన ఆక్రందన నేమిటో వింటారా ?

"ఆంధ్ర విశ్వకళాపరిషత్తువారు యింక కొంత యౌదార్యము వహించి, వ్రాతప్రతులను, ప్రాత యచ్చుప్రతులను సేకరించి, సంప్రతించి, సవిమర్శముగా వేమన్న పద్యముల నూతన ముద్రణ మొకటిచేసి పుణ్యము గట్టుకొందురు గాక. సామాన్య లొకరిద్వరితో ఆ కార్యము

సాధ్యముకాదు గావున నా భారము ప్రకృతము వారినే చెంది యున్నది."

—అని 1928 అక్టోబర్ 25 నాటి మొదటి వుపోద్ఘాతపు వుపన్యాసంలోనే చెప్పివున్నాడు. అంతటితో సరిపుచ్చుకోలేదు. 1970 లో బండారు తమ్మయ్య 'వేమన చరిత్ర'కు పీఠికరాస్తూ మళ్లీ యిదే విషయమై పునరాక్రోశించారు:

"ముద్రితా ముద్రితములుగా వున్న వేమన పద్యాలన్నిటిని సంగ్రహించి పోల్చి, పరీక్షించి మూలపాఠమును నిర్ణయించుట పెద్ద బరువు. దానికి యీవరకు యెవరునూ శ్రద్ధతో చేయి వేయలేదు. మరి అది వొక వ్యక్తి చేయగలిగిన పనికాదు. ప్రామాణికుడై కేవల విషయదృష్టిగల పరిశోధన ప్రవీణుడు సర్వాధికారము గలిగి నడుపునట్టి సంస్థ యొకటి కొన్నేండ్లు పరిశ్రమించి నిర్వహింపవలసిన నిష్కామకర్మ అది. అందాక మనము చేయు విమర్శలన్నియు ప్రాయశః మన అభిరుచులచే శ్రద్ధలచే ప్రబోధితములైన అభిప్రాయముల ప్రకాశనమే యగును."

రాళ్లపల్లి తొలి ఆక్రోశం కాస్త పనిచేసినట్లే వుంది. ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ 1929 ఆగస్టులో రాసిన వుత్తరాన్ని బట్టి దీన్ని అర్థంచేసుకోవచ్చు. వేమన పద్యాలకు అటువంటి సంశోధిత ప్రతి తయారు చేసేందుకు యెంత ఖర్చవుతుందో అంచనాలు తెలుపమని వైస్-ఛాన్సలర్ సి.ఆర్. రెడ్డి కోరుతున్నట్లు రిజిస్ట్రార్ సి.డి.యస్. చెట్టి (చూడు: పేజీ 72) రాసిన జాబుకు, రాళ్లపల్లి యేమి జవాబు రాశాడో, యెంత అంచనావేసి పంపాడో తెలియదు.

యిప్పుడు అంచనా వేయాలంటే కొత్తగా బయటపడ్డ రాతప్రతుల్ని కూడా పరిగణించ వలసివుంటుంది—యితర నూతన విషయాలతోబాటు, తెలంగాణాలో కొన్ని, పారిస్‌లో వొకటీ, అడయార్‌లోనూ, తంజావూరు, కాకినాడ వగైరాచోట్ల వున్న రాతప్రతులను అంచనాలోకి తీసుకోవాలి.

యేమైతేనేం, వేమన పద్య సంశోధిత ప్రతి ప్రకటన పథకం అక్కడితోనే ఆగిపోవడం శోచనీయం. సి.ఆర్. రెడ్డి ఆ మరుసటి సంవత్సరమే వైస్‌చాన్సలర్ పదవికి రాజీనామా యిచ్చి విద్యారంగంనుంచి తప్పుకోవడమే అందుకు కారణమా? అతర్వాత మళ్లీ పచ్చి ఆ పదవిలో కొన్నేళ్లపాటు కొనసాగినా యెందువల్లనో ఆవిషయం అనుకోలేదు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం సరే అనుకోలేదు. మరో విశ్వవిద్యాలయమైనా

అనుకొని వుండవచ్చుకదా. యిప్పుడు మరిన్ని విశ్వవిద్యాలయాలు యేర్పడ్డాయి. ప్రొఫెసర్లూ, రీడర్లు తయారవుతున్నారు. ఆ వైస్‌చాన్సలర్ గాకపోతే, ఆతర్వాత మరొకరైనా తలపెట్టకూడదా? యెందరో వైస్-ఛాన్సలర్లయ్యారు, పొయ్యారు. యెవ్వరూ ఆ విషయం అనుకోలేదు. మళ్లీ శ్రీ ఆవుల సాంబశివరావుగారైనా, అదే ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో, యీ సి.ఆర్. రెడ్డి శతజయంత్యుత్సవ సందర్భంలోనైనా, యునెస్కోవారు యింగ్లీషులో వేమన పద్యాలను వెలువరించ బోతున్న యీ తరుణంలో అందుకు పూనిక వహించాలని అభ్యర్థిస్తూ—శెలవ్.

ఆంధ్ర విశ్వవిద్యాలయం
10-11-1981

—బంగోరె

Blank page

వేమనోపన్యాసాల నేపథ్యం

ఆంధ్ర విశ్వకళా పరిషత్తు

ఆంధ్రమున ప్రత్యేకోపన్యాసములు

డాక్టర్ సర్ ఆర్. వెంకటరత్నమునాయుడు, యం.ఎ., డి.లిట్.(ఆంధ్ర) గారు ఆంధ్ర విశ్వకళాపరిషదధికారులకు వేమననుగూర్చి ప్రత్యేకముగ నుపన్యాసము లిప్పించుటకై 250 రూప్యముల విరాళము నొసంగి యున్నారు. అట్టి యుపన్యాసము లీయదలచువారు త్వరలో తమ నివేదన పత్రము లంపుకొన ప్రార్థితులు. వేమనయొక్క కవిత్వము, తత్వవిచారము, సంస్కరణ పరాయణత్వము, ధార్మికజీవనమున కతడొసంగిన చేయూత, స్వదేశ విజ్ఞానము నతడు పెంపొందించిన విధము, కర్ణాటకుడగు సర్వజ్ఞునితోడను, తమిళుడగు తిరువాళువారు తోడను వేమనకు గల పోలికలు, భేదములు – మున్నగు విషయములు సమగ్రముగ చర్చింపబడవలయును. ఈ యుద్యోగమును గుఱించిన విశేషాంశము లెఱుంగ గోరువారు రిజిష్ట్రారుగారి పేర వ్రాసి తెలుసు కొనవచ్చును.

ఆంధ్ర విశ్వకళాపరిషత్తు
బెజవాడ, 18–1–28

సి.డి.యస్. చెట్టి
రిజిష్ట్రారు

యిది వార్త కాదు. 1928 జనవరి 19 తేదీ గురువారంనాటి ఆంధ్రపత్రికలో 3 వ పేజీ కింది భాగంలో వొక మూలగా అచ్చయిన వొక అడ్వర్టయిజ్‌మెంట్. వార్తలకు లేని విలువ వొక్కో

సారి అడ్వర్టయిజ్‌మెంట్లకు వుంటుంది. అట్లాంటి విలువ సంతరించుకున్న ప్రకటన యిది. తెలుగులో యిందరు కవులుండగా, వొక్క వేమనకు — వొక విశ్వవిద్యాలయ స్థాయిలో—అంతకు రెండేళ్లక్రితమే తెలుగువాళ్ల కోసం ప్రత్యేకంగా యేర్పడ్డ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో — యింతటి గుర్తింపు లభించడమనేది నిజానికి వొక వార్తకు యోగ్యమైన విషయం కాదా ?

మద్రాసు విశ్వవిద్యాలయంతో 1926 లో వీలివచ్చి, ప్రభుత్వ మిచ్చిన కేవలం వొక లక్ష రూపాయల గ్రాంటుతో తాత్కాలికంగా బెజవాడలో అవతరించిన ఆంధ్ర విశ్వవిద్యాలయానికి నాయకుడైనాడు కట్టమంచి రామలింగారెడ్డి. పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులు లేవు. బోధనా శాఖలు లేవు. పేరుకు మాత్రమే అది యూనివర్సిటీ! వట్టి అఫిలియేటింగ్ సంస్థగా, మామూలు డిగ్రీలు నిర్వహించే యెగ్జామినింగ్ బాడీగా మాత్రమే కొంతకాలంపాటు పని జరిపించాలి. **University without a capital and with no capital !** యిదీ పరిస్థితి ! దీనితోనే పని జరుపుకునిపోయే వ్యక్తేనా సి.ఆర్. రెడ్డి ?

మున్సిపాల్టీలు, లోకల్ బోర్డులు మొదలైన స్థానిక సంస్థల నుంచీ, వ్యక్తుల నుంచీ విరాళాలు సమీకరించి వున్నంతలో పెద్దపెద్ద ప్రణాళికలే రూపొందించాడు. భారీ స్కాలర్‌షిప్పు లేర్పాటుచేసి ఫిజిక్స్‌లోనూ, సైకాలజీలోనూ పైచదువుల కోసం ఆంధ్ర యువకుల్ని విదేశాలకు పంపించి, వారు వున్నత శిక్షణ పొందివచ్చేలాగా రీసర్చి పథకాలు ప్రవేశపెట్టాడు. 'బెజవాడ మున్సిపాల్టీ ఫారిన్ ఫెలోషిప్'; కృష్ణా, గుంటూరు జిల్లాబోర్డుల ఫెలోషిప్ లనీ రీసర్చి ప్రణాళికలు రూపుదిద్ది శాస్త్రవిద్యలకు సంబంధించి ఆశలు రేకెత్తించాడు. మామూలు డిగ్రీలు ప్రదానం చేసే కేంద్రమే అయినా, 'కళా ప్రపూర్ణ' వంటి గౌరవ పట్టాలు ప్రవేశపెట్టి కొత్తపుంతలు తొక్కాడు. తాళపత్ర గ్రంథాల సర్వేపథకాలు యేర్పరచి కృషిసాగించాడు. యిదుగో యిట్లా వొకటీ అరా విరాళాలు రాబట్టి వుపన్యాసాలిప్పించి వాటిని పుస్తకాలుగా ప్రచురించడం వంటి పనులు జరిపించాడు. పురిటినొప్పులు పడుతూనే ఆంధ్రా యూనివర్సిటీ ఆ ప్రారంభ దినాల్లో జరిపించిన వొక చిన్న సాంస్కృతిక కృషి యిది.

వేమనకూ, వేమన కవిత్వానికి యిన్నాళ్లకు యిటువంటి గుర్తింపు

లభించేటట్లు చేసిన మంత్రగాడూ, మొనగాడూ నిస్సందేహంగా వైస్-చాన్సలర్ సి.ఆర్. రెడ్డే. నిజానికి యీ ఘనతను అందజేయవలసింది సి.ఆర్. రెడ్డికా లేక విరాళం యిచ్చిన రఘుపతి వెంకటరత్నంనాయుడికా ? విరాళమిస్తూ ఆ వుపన్యాసాలకు ఆ శీర్షికను—అంటే, వేమనను వొక academic subject గా సంకల్పించి సూచించిన వ్యక్తి రఘుపతివారైవుంటే, సి.ఆర్. రెడ్డికి చెందుతుం దనుకొనే ఆ ఘనత సులభంగా పిల్లెత్తుకుపోయేదవుతుంది. యిటువంటి సందేహానికి తావు కల్పించే వాక్య మొకటి చూడండి : "వేమనపై నుపన్యాసముల నిప్పింప సంకల్పించిన యా యుదారహృదయుఁడు, ఆ నిష్కళంక చరిత్రుడు, సంఘసంస్కర్త శ్రీ వెంకటరత్నంనాయుడుగారి యాశయము సఫలమైనది."[1]

యిన్నేళ్లతర్వాత ఆ పాతసంఘటననాటి వివరాలను రాబట్టడం యెట్లా? అప్పటి ఫైళ్లు వుంటే సరే. కానీ అంతటి పాత ఫైళ్లు భద్రపరచే అలవాటూ, ఆ దృష్టీ మన విశ్వవిద్యాలయాలకు—రజతోత్సవాలూ స్వర్ణోత్సవాలూ జరుపుకునే మన విశ్వవిద్యాలయాలకు—యింకా అలవడలేదు గనుక, వాటి కోసం ప్రయత్నంచేసి లాభం లేదనుకోవడం పరిశోధన అనిపించుకోదు. తవ్వకాలు జరిపి, ఆ పాత విషయాలను వీలున్నంత వరకు ప్రాణం పోనీయ కుండా రాబట్టుకోవాల. యూనివర్సిటీ పాత సిండికేట్ తీర్మానాదులుంటే వెతికి, వున్న కొద్దిపాటి అస్థికలనైనా పోగుచేసి గతించిన చరిత్రను పునర్నిర్మించు కోవలసి వుంటుంది.

1927 జూలై 25 న దివాన్ బహదూర్ సర్ ఆర్. వెంకటరత్నం నాయుడు ఆంధ్ర విశ్వవిద్యాలయానికి వొక లేఖ రాశాడు. యూనివర్సిటీ తరఫున వొక్కో విషయం మీద మూడునాలుగేసి వుపన్యాసాల చొప్పున రెండు విషయాలమీద విడిగా రెండు 'రీడర్‌షిప్ లెక్చర్లి'ప్పించేట్లయితే వొక్కో దానికి 250 రూపాయల చొప్పున మొత్తం 500 రూపాయలు విరాళ మివ్వ గలనని ఆయన రాసిన జాబు సారాంశం.[2] 1927 ఆగస్టు 26 నాటి ఆంధ్ర

---

[1] చూడు : సాధన పత్రిక (వారపత్రిక), 1928 నవంబర్ 3 తేదీ సంచిక, అనంతపురం. రాళ్లపల్లి అభినందన సభలో చదివిన ప్రశంసాపత్రంలోని వాక్యం.

[2] యీజాబు రాసేనాటికి రఘుపతి వెంకటరత్నంనాయుడు మద్రాస్ యూనివర్సిటీ వైస్-చాన్సలర్‌గా వున్నాడు. తాను అధిపతిగావున్న తావులో ఆ వుపన్యాసాలిప్పించకుండా ఆంధ్ర విశ్వవిద్యాలయానికి ఆ ఖ్యాతి నివ్వడం ఆయన ఔదార్యానికీ ఆంధ్రాభిమానానికీ తార్కాణం కావచ్చు.

విశ్వవిద్యాలయం సిండికేట్ సమావేశంలో రాజర్షి వెంకటరత్నంనాయుడు జాబు చర్చకు వచ్చింది. ఆ వుపన్యాసాలకు తగిన **subjects** సూచించమని ఆయన్నే కోరుతూ సిండికేట్ తీర్మానం చేసింది.

దీనిమీదట వెంకటరత్నంనాయుడు సూచించిన రెండు విషయాలూ యివి : 1. **The Influence of Buddhism and Jainism on Andhra History and Culture ; 2. The Sumerian origin of Aryan civilization.** వేమన విషయం లేనేలేదు. మరి యెట్లొచ్చినట్లు ?

యీ **subjects** సూచన తర్వాత అక్టోబర్ 8 సిండికేట్‌లో మళ్లీ చర్చకు వచ్చింది. వొక లెక్చర్ విశాఖపట్నంలోనూ, మరొకటి రాజమండ్రిలోనూ యేర్పాటుచేయాలనీ ; వుపన్యాసకులనూ, వుపన్యాసాలు యేర్పాటుచేసే బోట్లనూ నిర్ణయించే బాధ్యత వైస్-చాన్సలర్‌కు యివ్వాలనీ ; పై రెండు విషయాల అనుకూలతల గురించి వెంకటరత్నంతో సంప్రదించాలనీ తీర్మానించడం జరిగింది.

వెంకటరత్నంనాయుడు విరాళం సంగతి అప్పుడే బయటకు పొక్కిందో యేమో మధ్యలో టేకుమళ్ల రాజగోపాలరావు (మద్రాసు క్రిశ్చియన్ కాలేజీలో దేశీయ భాషల విభాగం సూపర్నెంట్) వొక నాలుగు సబ్జెక్టులిచ్చి వాటిలో యేదైనా వొకదానిపైన ఆరు వుపన్యాసాలిచ్చే అవకాశం తనకు కల్గించమని అభ్యర్థిస్తూ తనకు తానుగా ప్రతిపాదన వొకటి ఆంధ్ర విశ్వవిద్యాలయానికి పంపుకున్నాడు.[3] ఆయన నాలుగు సబ్జెక్టులలో వొకటి వేమన. యీ రాజగోపాలరావు జాబుపై సిండికేట్ వూరికే రికార్డ్ చేయమని మాత్రం వొక తీర్మానం నమోదైవుంది (యీ వేమనోపన్యాసాల పూర్వాపరాలకు సంబంధించిన సిండికేట్ తీర్మానాలు విడిగా యివ్వబడ్డాయి చూడండి).

సి. ఆర్. రెడ్డీ - వెంకటరత్నంనాయుడూ కల్సి యీ మధ్యకాలంలో యేమి సంప్రతింపులు జరుపుకున్నారో యేమోకానీ, డాక్టర్ కాళిదాస్ నాగ్ అనే

---

[3] మద్రాస్ యూనివర్సిటీ తరపున యీ రాజగోపాలరావు 1928 ఫిబ్రవరిలో తెలుగులో మహాభారతోపన్యాసాలు వరసగా అయిదారు యిచ్చివున్నాడు (చూడు : ఆంధ్రపత్రిక, ఫిబ్రవరి 8 నుంచి వరునగా వచ్చిన సంచికలు).

ఆయన మద్రాసులో వుపన్యాసాలివ్వడానికి వెళ్తుండే, ఆ అవకాశాన్ని ఆసరాగా తీసుకుని సి.ఆర్. రెడ్డి ఆయన్ను పిలిపించి, ఆయనచేత "గ్రేటర్ యిండియా" అనే విషయంమీద వుపన్యాసాలిప్పించినట్లు, యీ వెంకటరత్నం లెక్చర్స్ స్కీమ్ కింద అందుకుగాను 250 రూపాయలు శాంక్షన్ చేసినట్లు 1927 డిసెంబర్ 6 నాటి సిండికేట్ తీర్మానాన్నిబట్టి తెలుస్తుంది.[4]

యిక వెంకటరత్నం లెక్చర్స్ స్కీమ్ కింద రెండో వుపన్యాస విషయంగా 'వేమన' యెట్లొచ్చినట్లు? యీ నిర్ణయంలో కూడా సి.ఆర్. రెడ్డిదే ప్రధాన పాత్ర అయివుండాల. యిందుకుగాను తగిన అభ్యర్థులకోసం ఆంధ్ర పత్రిక (1928 జనవరి 19)లో వచ్చిన ప్రకటనకు ముందు స్పష్టమైన సిండికేట్ తీర్మానమేదీ లేదు. వేమన విషయంపై వుపన్యాసాలకు వెంకట రత్నంనాయుడు అంగీకరించినట్లు 1928 ఫిబ్రవరి 11 తేదీ సిండికేట్ సమావేశంలో జరిగిన చర్చనుబట్టి చూస్తే ఆ లెక్చర్లకు వేమన విషయం సూచించింది రఘుపతివారు మాత్రం కాదని అనుకోవాలి. ఆంధ్రపత్రిక ప్రకటన చూచి దరఖాస్తులు పంపుకున్న అభ్యర్థుల్లోనుంచి వైస్-చాన్సలర్ సి.ఆర్. రెడ్డి, వెంకటరత్నంనాయుడూ కల్సి కమిటీగా యేర్పడి యెంపిక చేయాలనికూడా ఆ సమావేశంలో తీర్మానించబడింది.

కానీ వీళ్ళిద్దరూ కలిసికూర్చునేందుకు ముహూర్తం కలిసిరాలేదు. వీరి మధ్య సుహృద్భావవాతావరణం క్షీణించిందనుకోవాలి.[5] దరఖాస్తుల పరిశీలన

---

4 వేరే సంస్థల ఆహ్వానంమీద వెళ్తున్న వ్యక్తి కాబట్టి యూనివర్సిటీ వంతుగా చెల్లించవలసిన ప్రయాణభత్తేలు వగైరాలు మిగిలాయి కాబట్టి, ఆ మొత్తాన్ని తర్వాత వేమనోపన్యాసాలిచ్చే వ్యక్తికి చేర్చి మొత్తం 350 రూపాయలు చేశారు.

5 సి.ఆర్. రెడ్డి వైస్-చాన్సలర్‌గా తొలుత నామినేట్ చేయబడిన రెండేళ్ల గడువు పూర్తికాగానే ఆంధ్రా యూనివర్సిటీ వుపాధ్యక్షతకు యెన్నిక విధానం అమల్లోకి వచ్చింది. 1928 మార్చిలో జరిగిన యెన్నికలో ఆఖరు క్షణందాకా కట్టమంచి–రఘుపతి పేర్లు వినబడుతూ వచ్చాయి. మొదటి ప్రో-చాన్సలర్‌గా నామినేట్ అయిన బొబ్బిలి రాజా మరణం తర్వాత పిఠాపురం రాజా ఆ స్థానం లోకి రావడంతో, ఆయన ప్రాభల్యం మూలంగా రఘుపతి వెంకటరత్నంనాయుడు పేరు ముగ్గులోకి వచ్చింది. పోటీ వుద్విగ్నతకు దారి తీసింది. పత్రికా ప్రకటనలదాకా కూడా వెళ్లింది. పోటీ అనివార్యమనిపించింది. కానీ ఆఖరు క్షణంలో పోటీ తేలిపోయింది. సి. ఆర్. రెడ్డి యేకగ్రీవంగా తిరిగి వైస్-చాన్సలర్‌గా యెన్నికైనాడు. పోటీ లేకుండా యెన్నికైనా యీ సందర్భంలో పిఠాపురం రాజా ప్రవర్తన మూలంగా సి.ఆర్. రెడ్డి మనస్సు బాగా వికలమైనట్లుంది. యిందుకు సాక్ష్యంగా—ఆయన స్వహస్త లిఖిత పద్యమొకటి ఆయన "పర్సనల్ పేపర్స్"లో కానవస్తుంది:

కమిటీలో కూర్చునేందుకు రఘుపతి వెంకటరత్నంనాయుడు తన అశక్తతను వ్యక్తంచేయగా ఆయన స్థానే విస్సా అప్పారావును నియమిస్తూ సిండికేట్ తీర్మానం చేయవలసివచ్చింది.

యీ తీర్మానం ప్రకారం సి.ఆర్. రెడ్డీ, విస్సా అప్పారావూ కల్సి-వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అభ్యర్థిని యెంపికచేశారు. సిండికేట్ యీ యెంపికను ధృవీకరించింది 1928 యేప్రిల్ 14 న. యిట్లా యెంపికైనవాడే రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ. యెందరు దరఖాస్తులు పెట్టుకుంటే వాళ్లలో రాళ్లపల్లి యెంపికయ్యాడో అప్పటి ఫైల్ చూడందేకానీ చెప్పలేము. యీ యాభైయేళ్లనాటి ఫైల్ శాశ్వతంగా కనుమరుగై కాలగర్భంలో కల్సిపోయింది కాబట్టి యితర విధాల వూహాపోహలు సాగించవలసి వుంటుంది.

మన వూహకు పనిబెట్టే వాక్యమొకటి రాళ్లపల్లే వొకచోట రాసిపెట్టి పోయాడు: "ఆంధ్ర విశ్వకళాపరిషత్తుకు అధ్యక్షుడుగా ..... వేమన్నను గూర్చిన వుపన్యాసాలు నాచేత చేయించినదొకటే మరల నన్ను అయన వద్ద కాకర్షించింది. నాకంటే అర్హతగలవారెందరో అర్జీవేసుకొన్నవారు...."[6]

యీ అర్జీలు పెట్టుకున్నవారెవరై వుంటారు? సి.ఆర్. రెడ్డి "కవిత్వ తత్వ విచారం (1914)" తర్వాత వేమన మనకవుల శ్రేణిలోకి రాక తప్పలేదు. తెలుగు కవిత్వ చరిత్రలో వేమన స్థానం పదిలపడింది. తెలుగు పత్రికల్లో వేమనపై వ్యాసాలు రాసి ఆయన కాలాదులనుగూర్చి పండిత చర్చలు చేసిన వాళ్లు కొందరు లేకపోలేదు. యింతకంటే ముందు 1905 ఆగస్టు 15 లోనే కృష్ణాపత్రికలో "వేమన : సంఘసంస్కరణం" పైన వ్యాసం రాసిన చెన్నాప్రగ్గడ పూర్ణచంద్రరావుగూర్చి ప్రథమంగా చెప్పుకోవాల. సి.ఆర్. రెడ్డి

"అంధకారమపోయి మహాద్భుతముగ
సకల జనములు నుతియింప జాలునట్టి
వెలుఁగు నా జీవితంబను విపులగగన
మందు బొడమెను నీదయ నభవ నేడు." (చూడు: న్యూ ఢిల్లీ, నెహ్రూ మెమోరియల్ లైబ్రరీలోని సి.ఆర్. రెడ్డి పర్సనల్ పేపర్స్; ఫైల్ నెంబర్ 54/1928).

[6] చూడు: "కట్టమంచివారి వైలక్షణ్యం"—తొలుత ఆంధ్రప్రభ దినపత్రికలో అచ్చయి, తర్వాత చిత్తూరు జిల్లా రచయితల సంఘంవారి ప్రత్యేక సంచిక (1966) లో పునర్ముద్రణైన రాళ్లపల్లి వ్యాసం.

కవిత్వతత్వ విచారం ప్రకటనకు ముందు—కొన్ని నెలల ముందు—ఆంగ్లంలో **Vemana : The Telugu Poet and Saint** అని యేకంగా వొక చిన్న గ్రంథమే ప్రకటించాడు సి. రామకృష్ణారావు అనే ఆయన. వంగూరి సుబ్బా రావు సరేసరి. వేమనపై వొక పెద్ద గ్రంథమే రాసి ప్రకటించాడు. అయితే ఆయన 1923–24 లోనే మరణించాడు కాబట్టి ఆయన యీ వుపన్యాసాల నాటికి వుండే అవకాశం లేదు. యిక వేటూరి ప్రభాకరశాస్త్రి, బండారు తమ్మయ్య, "పోతన–వేమనల యుగం" పై సుదీర్ఘ 'పోటీ వ్యాసం' రాసి, మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీ బహుమానం గెల్చుకున్న దిగవల్లి వెంకట శివరావుగారు, ఆంధ్రపత్రికలో వంగూరి 'వేమన' పై సమీక్షాపూర్వకమైన మౌలిక వ్యాసపరంపర రాసిన వేమూరి విశ్వనాథశర్మ, ఒంగోలు వెంకట రంగయ్య వంటివారున్నారు. వీళ్లందరూ, లేదా వీళ్లలో కొందరైనా తమ దరఖాస్తులు పంపుకొని వుండవచ్చు. 1923 లో హైదరాబాదు వేమన గ్రంథాలయంలో వేమనపై చక్కని ప్రసంగం చేసిన తెలంగాణీయుడు శ్రీ గాడిచర్ల సూర్యప్రకాశరావునుకూడా యిందులో చేర్చవచ్చు.

వీళ్లలో దిగవల్లి, గాడిచర్లగారలు నేడు సజీవులుగా వున్నారు. గాడిచర్ల వారి సంగతేమోగానీ, దిగవల్లి వెంకటశివరావుగారు సరిగ్గా ఆంధ్రపత్రిక అడ్వర్టయిజ్‌మెంట్ వచ్చిన తర్వాత 1928 ఫిబ్రవరి 22 న తాను రాసిన రెండు పుస్తకాలు పంపుకోగా సి.ఆర్. రెడ్డి అక్నాలెడ్జ్ చేస్తూ రాసిన జాబొకటి బయటపడింది. 1924 లో విడుదలైన "పోతన–వేమనల యుగం" గ్రంథాన్ని నాలుగేళ్ల తర్వాత సి.ఆర్. రెడ్డికి పంపుకోవడమేమిటి ? వేమనోపన్యాసాలకు దోటీ వేశారా యేమి అని అనుమానం కలిగి 'మీరేమైనా అప్లయ్ చేశారా' అని అడిగాను. "అబ్బే, నేను దరఖాస్తు పెట్టుకోలేదు. కొత్త పుస్తకంతోబాటు పాత దాన్నికూడా చేర్చి రెండూ పంపుకున్నాను. అంతే," అని అన్నారు శివరావు గారు.

యిక అప్పటికి ప్రసిద్ధులైన వేటూరీ, బండారూ మొదలైనవారి దరఖాస్తుల సరసన రాళ్లపల్లిది వున్నా ; వీటిల్లో యీనాడు మనం కూర్చొని సెలక్ట్ చేయవలసివచ్చినా రాళ్లపల్లికే అగ్రతాంబూలం యివ్వవలసి వుంటుంది. అందుకు రాళ్లపల్లి అర్హత ? వాళ్లందరికంటె ముందు 1917 లోనే వావిళ్ల వారి వేమన పద్యాల యెడిషన్‌కు పీఠికాప్రాయమైన సుదీర్ఘ వ్యాసం రాసిన

రాళ్లపల్లి అనంతకృష్ణశర్మది నిజానికి విశేషార్హ తే. వేటూరి, బండారు వ్యాసాలు వేమన కాల స్థల నిర్ణయాలకు సంబంధించి చేసిన చర్చలే తప్ప, రాళ్లపల్లి లాగా కాస్త లోతుకు వెళ్లి వేమన కవిత్వం, శైలి, తత్వం మొదలైన అంశాలు స్పృశించిన వ్యాసాలు కావవి. అనాటికి వేమనపై ప్రకటితమైన రచనలబట్టి చూచినప్పుడు రాళ్లపల్లిదే అన్నిటా మెరుగైన వ్యాసంగా భావించ వలసి వుంటుంది—చనిపోయిన వంగూరి రచనను మినహాయించి చూస్తే. అంటే మెరిట్‌నుబట్టి రాళ్లపల్లినే సెలక్ట్ చేసి వుండవలసిన సన్నివేశమది. అంతేకానీ సి.ఆర్. రెడ్డి–రాళ్లపల్లి మైసూరు వుద్యోగకాలంనుంచీ సన్నిహిత మిత్రులు గనుక, ఆ మిత్రపక్షపాతమేదో పనిచేసి వుంటుందని యివాళ మనం అపార్థం చేసుకోనక్కర్లేదు.

సి.ఆర్. రెడ్డి మిత్రపక్షపాతమెల్లా వొక్కటే—**Why don't you apply for our Vemana Special Lectureship?**—అని కోరి రాళ్లపల్లికి జాబురాసి ఆయనచేత దరఖాస్తు పెట్టించడం వరకే. ఆంధ్రపత్రిక ప్రకటన చూచి రాళ్లపల్లి అర్జీపెట్టకుండానే వూరకుండిపోయాడు.[7] ఆంధ్రపత్రిక అడ్వర్టయిజ్‌మెంట్ వచ్చిన యిరవైరోజులదాకా 'రాళ్లపల్లి అర్జీ రాలేదే' అని చూచుకొని సి.ఆర్. రెడ్డి జాబు రాసి పురమాయించబట్టే ఆయన దరఖాస్తు పంపుకున్నాడు. ఆ తర్వాత రాళ్లపల్లి 'మెరిట్' పనిచేసి వుండాలి. వొకరకంగా ఆంధ్రా యూనివర్సిటీ తరఫున వేమనోపన్యాసాలు యేర్పాటుచేసిన క్షణంలోనే రాళ్లపల్లిని అందుకు యెంపిక చేయడానికి అర్హుడని ఆయన మనసులో మెదిలి వుండాలి కూడా.

యేమైతేనేం వుపన్యాసకుని యెంపిక జరిగిపోయింది. యిక వుపన్యాసాలు యెక్కడేర్పాటు చేయాలి—అనేది నిర్ణయం కావలసివుంది. యిదికూడా వొక సమస్యే మరి! ఆంధ్రులకు విశ్వవిద్యాలయమనేది వొకటి యేర్పడినా, దాని కేంద్రస్థాన మెక్కడుండాలనేది—దురదృష్టవశాత్తు మొదటి మూడునాలుగేళ్లూ వొక పెద్ద వివాదాంశమైపోయింది. శాసనమండలిలోనూ, సిండికేట్‌లోనూ

---

7 ఆంధ్రపత్రిక ప్రకటన విషయం రాళ్లపల్లికి తన నహోద్యోగుడైన సి.ఆర్. నరసింహశాస్త్రి చెప్పినప్పటికీ దాన్ని పట్టించుకోకుండా గమ్మగుండిపోయాడు. చూడు: రాళ్లపల్లి అభినందన గ్రంథం "అనంతరాగం" (బెంగుళూరు, 1977)లో శ్రీ ఘట్టమరాజు అశ్వత్థనారాయణ వ్యాసం 'రాళ్లపల్లివారి జీవిత చరిత్ర సంగ్రహం'--పేజీ 127.

సమయం వచ్చినప్పుడెల్లా వేడి పుట్టించే చర్చాంశమై నానా రభస కల్గిస్తూ వచ్చింది. కొందరు రాజమండ్రి, మరికొందరు కాకినాడ అన్నారు. కొందరు అనంతపురం అన్నారు. యింకొందరు నెల్లూరు, మరికొందరు విశాఖపట్నం– యిట్లా నానారకాల పేర్లు నలుగుతూ వచ్చాయి. యిన్ని పేర్ల మధ్య రాయల సీమ వాసుల అనంతపురం వాదనొకటి ప్రధానమైనదిగా వుంటూ వచ్చింది. కడకు 1929–30 లో విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీ హెడ్‌క్వార్టర్స్‌గా నిర్ణయమైనప్పుడు—రాయలసీమ జిల్లాలన్నీ ఆంధ్ర విశ్వవిద్యాలయంతో తెగదెంపులు చేసుకుని మళ్లీ మద్రాసు యూనివర్సిటీలో చేరిపోయాయి. దీన్ని బట్టి పరిస్థితి యెంతగా విషమించిందో అర్థంచేసుకోవచ్చు.

యిటువంటి వాతావరణం మధ్య—1928 జూలై లో రాసిన జాబులో సూచించినట్లు వేమనోపన్యాసాలను సి. ఆర్. రెడ్డి తొలుత కాకినాడలో యిప్పించాలనుకున్నాడు. విరాళమిచ్చిన రఘుపతివారి ప్రీతికోసం కావచ్చు. మళ్లీ మనసు మార్చుకుని రాయలసీమవారిని తృప్తిపరచే వుద్దేశం కావచ్చు, లేదా కటారుపల్లెలోని 'వేమన సమాధి'కి గల సంప్రదాయబలానికి తలవొగ్గి కావచ్చు, కడకు అనంతపురంలోనే యేర్పాటు చేయించాడు.

యీ నిర్ణయాలకు సంబంధించిన పూర్వాపరాలే గాకుండా మరికొన్ని ముఖ్య విషయాలుకూడా యీ జాబుల్నిబట్టి తెలుస్తున్నాయి. సి.ఆర్. రెడ్డి రాసిన ఆరు జాబుల్లో వేమనగూర్చి తన ఆలోచనలను రాళ్లపల్లికి సరఫరా చేస్తూ వచ్చాడు. మధ్యలో వొక దఫా బెంగుళూరు వెళ్లినప్పుడు—మైసూరు నుంచి రాళ్లపల్లిని పిలిపించుకుని మాట్లాడినట్లున్నాడు కూడాను. యేయే వ్యాసాలు, పుస్తకాలు చదవాల్సిందీ, యెవరెవరితో సంప్రదించి యేయే ప్రదేశాల్లో సంచరించి విషయసేకరణ జరపాల్సిందీ సూచిస్తూ రాళ్లపల్లిని పురికొల్పిన తీరు యీ జాబుల్నిబట్టి ద్యోతకమవుతుంది. యీ వేమనోపన్యాసాలకు సంబంధించి వొక చిన్న 'బ్లూ ప్రింట్' సమర్పించాడు రాళ్లపల్లికి. యింత కాలం తెరమరుగున వుండిపోయిన యీ లేఖాధ్యాయం యింతకాలానికైనా వెలుగులోకొచ్చి కొత్త కోణాలను బయటపెట్టగల్గుతున్నది.

షుమారు 6 నెలల కాలంలో వేమనగూర్చి తన ఆలోచనలకు రాళ్లపల్లి పదునుపెట్టుకున్నాడు. మద్రాసు వెళ్లి బ్రౌన్‌దొర సేకరించి పెట్టిపోయిన వేమన

పద్య ప్రతులను పరిశీలించాడు. కటారుపల్లి ప్రాంతంలో సంచరించి 'వేమన సమాధి' చుట్టూ అల్లుకునివున్న మాయావలయాన్ని కొంతవరకు మనసుకు తెచ్చుకున్నాడు. 7 అధ్యాయాలవారీగా తన వుపన్యాసాలను రాతలోకి దించి ఆంధ్ర విశ్వవిద్యాలయానికి సమర్పించాడు. యీ మొత్తం 7 వుపన్యాసాల కార్యక్రమం అంతా కూడా 'సినాప్సిస్'తో సహా రిజిస్ట్రార్ పేర అప్పట్లో అనంతపురంనుండి పప్పూరు రామాచార్యులు సంపాదకత్వాన వస్తుండిన 'సాధనపత్రిక'లో ముందుగా అడ్వర్టయిజ్‌మెంట్‌గానో, వట్టి ప్రకటనగానో పూర్తి వొక కాలం బారున అచ్చయింది.[8] అక్టోబర్ 25 తేదీ నుండి 31 వరకు వరసగా 7 రోజులపాటు వుపన్యాసాలు యేర్పాటయ్యాయి—సి.డి. కాలేజి (నేటి ప్రభుత్వ కళాశాల) ప్రాంగణంలో.

ఆంధ్రా యూనివర్సిటీ యీ వేమనోపన్యాస సప్తాహం అంతటితోనే ముగిసివుంటే వాటికి యింత చరితార్థత వచ్చివుండేది కాదు. అనంతపుర స్థానిక చరిత్రలో వొక చిన్న మైలురాయిగానే నిల్చిపోయి వుండేది. సాధన పత్రికలో అందుకు చిన్నెలు కొన్ని కానవస్తున్నాయి: "7 దినములు వేమన యుపన్యాసములు జయప్రదము గావించినందుకై శ్రీమాన్ రాళ్లపల్లి అనంత కృష్ణశర్మగారికి అనంతపుర పౌరుల గౌరవ బహుమాన పురస్సరముగ సమర్పించు సన్మానపత్ర" మొకటి పేజీ నిండుగా దర్శనమిస్తుంది. అందులో నుంచి కొన్ని వాక్యాలు :

> "సుధీమణీ ! వేమన పురాణ సప్తాహమును మా యూర సలిపి మమ్మా యోగివరుని సూక్తి సుధాధారల నోలలాడించిన నీకు ధన్యవాదములఁ జేయుచున్నాము.
>
> "తమ్ముడా ! నీవు మావాడవు. మా యనంత కృష్ణుఁడవు. ఒకనాఁడు మన మండలము తీవ్ర నీతి, మత బోధ చేసి యాంధ్రదేశమును విజ్ఞాన వీచికాడోలికల నూగులాడించినది .... అట్టి యా మండలము నేఁడు దత్తువోయి కన్నవారికిఁ బెంచినవారికిఁ గూడ ననాదర పాత్రమై, వాడి వత్తలై, యన్ని విధములఁ గృశించి మఱుఁగుపడి యున్నది.

---

8 చూడు : 1928 అక్టోబర్ 6 తేదీ సంచిక.

అప్పుడప్పుడు నినుబోంట్లు యీ మండలము సజీవావస్థను ప్రకటించు చుందురు.

"పండితశేఖరా ! నీ యనన్య ప్రతిభావిశేషమున వాగ్దేవిని వశము చేసుకొంటివి. నీ యసాధారణ ధీ ప్రభావమున సుజ్ఞానవిజ్ఞానముల గుట్టు మట్టుల నెఱింగితివి. నీ విశాల హృదయాంతరాళమున పరస్పర విరుద్ధ సిద్ధాంతములకు సమన్వయము గల్పించుకొంటివి. నీ మేధా ధిక్యముచే సాధింపరాని విద్యల సాధించితివి. నిన్ను జూచుకొని మేము గర్వించుచున్నాము.

"రసికవతంసా ! నీ కా మృదుమధుర వాగ్విలాసము లెక్కడ లభించినవి ? ఆ శ్రావ్య మనోహర గాత్రము నెందు సంపాదించితివి ? నీ కా యవ్యక్త కోమల కాకలీధ్వని నెవ్వరిచ్చిరి ? మోహంపు తరగల నోలలాడించి, వాని యుపరిభాగముల నూగులాడించి, దిగ్భ్రమ బుట్టించి, మరల నా వలపు సంద్రమున మునకలు వేయించు నీ కా వాణీ విభ్రమము లెందుండి వచ్చినవి ?.....

"వెల్లి వేమన పద్యములందు నీవు వేదాంతమును చూపించితివి. కాఁపు వేమన కథయందు బాప లనుసరింపఁ దగిన చరితమును నిరూపించితివి. యోగి వేమన యుదంతమునందు సంసారులకు వలయు బోధనలను గోచరింపఁ జేసితివి. చచ్చుపుచ్చు కైతలనఁబడు వేమన తొక్కు పలుకులను ముట్టి కవితారసమున ఖండధారగా నాస్వాదింపఁ జేసితివి.

"సోదరా ! నీవు ధన్యుడవై మమ్ము ధన్యులఁ జేసితివి. నీ మూల మున దత్తమండలములు ధన్యములయ్యెను.... ఈ యుపన్యాసముల నిప్పింప నిన్ను నియోగించిన యాంధ్ర విశ్వకళాపరిషత్తును నీవు గౌరవించితివి. అది కృతార్థమైనది...."

వట్టి సన్మాన పత్రమే కాదు, చిలుకూరు నారాయణరావు రచించిన 32 ఆటవెలుదుల్లో 'మాయముత్యాలు'కట్టి వొక పద్యమాలనుకూడా ఆ సందర్భంలో సమర్పించడం జరిగింది.[9]

---

[9] చూడు : సాధనపత్రిక, 1928 నవంబర్ 17 తేదీ సంచిక.

యింత సంబరంగా జరిగినా యిదంతా కూడా అనంతపురానికే పరిమిత మైన సాహిత్య క్రీడగా మాత్రమే నిల్చిపోయేది. కానీ సి.ఆర్. రెడ్డి దీన్ని యింతటితో ముగియనీయలేదు. యీ వుపన్యాసాలను పుస్తక రూపంలో ప్రకటింపజేయడం ఆయన దూరదృష్టికి నిదర్శనం. అనంతపుర వాసులు కొంతకాలంపాటు స్మరించుకునే ఘటనగా మాత్రమే దీన్ని వుండిపోనీకుండా, అఖిలాంధ్రులు కొన్ని తరాలపాటు స్మరించుకోదగ్గ వొక నమూనా విమర్శ గ్రంథంగా నిలిచిపోయేలా దీనికి వ్యాప్తి కల్గించాడు. వేమనకు వొక ప్రతిష్ట చేకూర్చాడు.

వుపన్యాసాల అనంతరం ఫైల్ ముగియలేదు. అనంతపురంలో వేమ నోపన్యాసాలు జయప్రదంగా ముగిశాయనీ, వాటిని వినడానికి నోచుకోని యితర ప్రాంతాల తెలుగువారికి ప్రయోజనకారిగా వుండేట్లు 500 కాపీలు ముద్రించాలనీ టి.వి. శేషగిరిరావునాయుడు రాసిన లేఖ సిండికేట్ ముందు చర్చకు వచ్చింది. ముష్టి 500 కాపీలేమిటి, మూడు వేలా అయిదొందలు ముద్రించాలని సిండికేట్ తీర్మానించింది 1928 నవంబర్ 16న.

ముద్రణకోసం టెండర్లు పిలవడం, వచ్చినవాటిల్లో తక్కువదైన ఆనందా ప్రెస్‌వారి టెండర్ 1929 జనవరి 26 సిండికేట్ సమావేశంలో ఆమోదించబడింది. షుమారు 192 పేజీల క్రౌన్ సైజు గ్రంథ ముద్రణకు ఆ ప్రెస్‌వారు చూపిన ముద్రణ ఖర్చు 432 రూపాయలు మాత్రమే (కాగితం ఖర్చుగాక). 3,500 ప్రతుల ముద్రణకు మొత్తం ఖర్చు అంచనా 800 రూపాయలు మంజూరు చేస్తూ 1929 మార్చి 3 న సెనేట్ తీర్మానించింది.[10]

యింత తతంగమైన తర్వాత రాళ్లపల్లి 'వేమన' గ్రంథం ఆంధ్రా యూనివర్సిటీవారి ప్రచురణల సీరీస్‌లో రెండోదిగా అచ్చయి వచ్చింది.[11] ముఖ పత్రంలో వున్న వివరాలు : ఆంధ్ర విశ్వకళాపరిషద్ గ్రంథమాల (రెండవ ప్రచురణము)....శ్రీ సర్ ఆర్. వెంకటరత్నంనాయుడుగారిచే బోషింపబడిన వ్యాసములు—రాళ్లపల్లి అనంతకృష్ణశర్మచే విరచితము—ఆంధ్ర విశ్వకళా

---

[10] అదే పత్రిక 1929 మార్చి 16 తేదీ సంచిక.

[11] మొదటి ప్రచురణ మామిడిపూడి వెంకటరంగయ్య ఆంగ్ల గ్రంథం—'The Beginnings of Local Taxation in the Madras Presidency'.

పరిషత్తుచే ప్రకటితము—1929. వెల రూ. 1-8-0.

వేమన తర్వాత ఆంధ్రా యూనివర్సిటీవారు యెన్ని యెండోమెంట్ వుపన్యాసాలు యేర్పాటు చేయలేదు ? ఆ ప్రసంగాలను పుస్తకాలుగా ప్రకటించలేదు ? అవన్నీ యింత ప్రఖ్యాతి పొందాయా ? రాళ్లపల్లి కంటే యెంతో ప్రసిద్ధులైన వారున్నారు వుపన్యాసాలిచ్చినవాళ్లల్లో. వుదాహరణకు అల్లాడి కృష్ణస్వామయ్యర్ యెండోమెంట్ లెక్చర్లిచ్చిన రవీంద్రనాథ ఠాగోర్ వున్నాడు. అట్లాగే సి.వై. చింతామణి వున్నాడు. ఠాగోర్ వుపన్యాసాలు 1933 లో **Man,** చింతామణి ప్రసంగాలు **Indian Politics since the Mutiny (1935)** అనే పేర్లతో పుస్తకాలుగా కూడా వెలువడ్డాయి. వాటికేటికీ రాని ఖ్యాతి యీ 'వేమన'కు వచ్చింది. కొన్ని తరాలపాటు పాఠ్యగ్రంథంగా కూడా వుండి వాసికెక్కింది. 'వేమన' అచ్చయినన్ని ప్రతులుగానీ, అది పొందినన్ని ముద్రణలుగానీ అవేవీ పొందలేకపోయాయి.[12] దీనికి కారణం యిది తెలుగులో వుండబట్టా ? వుపన్యాస విషయం వేమన కావడమా ? లేక వుపన్యాసాలిచ్చిన వ్యక్తి రాళ్లపల్లి కావడమా ? విరాళమిచ్చిన వ్యక్తి రాజర్షి రఘుపతి వెంకటరత్నంనాయుడు కావడమా ? లేక యీ వుపన్యాసాలను జాగ్రత్తగా 'ప్లాన్'చేసి, వుపన్యాసకునికి యెన్నో 'ఫ్రెష్ అయిడియాస్'తో ప్రోత్సాహమిచ్చి 'బోధకశక్తి'గా వుండిన వ్యక్తి సి.ఆర్. రెడ్డి కావడమా ? యివన్నీ కలిసి కావచ్చు.

---

[12] 1929 లో వచ్చిన మొదటి యెడిషన్ తర్వాత, 1945 లోనే మరి రెండు యెడిషన్లు వచ్చాయి—ఫిబ్రవరిలో వొకటీ, సెప్టెంబర్‌లో మరొకటీ, మళ్లీ నాలుగో ముద్రణ యిటీవల 1971 లో వచ్చింది.

Blank page

విద్యాప్రణాళికలో వేమనపడ్డ అవస్థలు : సి.ఆర్. రెడ్డిని నడిపించిన చారిత్రక శక్తులు

వేమనకు విశ్వవిద్యాలయ పరిధిలో వొక ఘనమైన గుర్తింపు లభించడం యిదే ప్రథమం అనీ, అందుకు కారకులు, ప్రేరకులు సి.ఆర్. రెడ్డి అనికూడా చెప్పుకున్నాం.

అయితే చరిత్రను వొక విహంగావలోకనంలా గాక కాస్త సూక్ష్మ దృష్టితో పరికిస్తే యిందుకు భిన్నమైన విషయాలు కొన్ని కానవస్తాయి. నిజానికి విశ్వవిద్యాలయ స్థాయిలో యిటువంటి గుర్తింపు కలగడం అది ప్రథమమూ కాదు, సి.ఆర్. రెడ్డి మొదటి మేటీ కాదు.

ఓం ప్రథమంగా వేమన పద్యాలను అచ్చు రూపంలో ఆవిష్కరింప జేసింది మద్రాసు కుంఫిణీ ప్రభుత్వం 1812 లో యేర్పాటుచేసిన 'మద్రాసు కాలేజి' ఆధ్వర్యంలో. దేశంలో అప్పటికి యూనివర్సిటీలనేవి యేర్పడని రోజుల్లో అదే వొక చిన్న యూనివర్సిటీ అనుకోవాలి. బ్రిటన్‌నుంచి యీ దేశానికి కుంఫిణీ వుద్యోగస్తులుగా నియుక్తులై వచ్చే యువ యూరోపియన్ అధికారు

లకు మన దేశభాషల్లో కాస్త పరిచయమూ ప్రవేశమూ కలుగజేసి శిక్షణ గరపే వుద్దేశంతో అవతరించిన ఆ విద్యాకేంద్రం అప్పట్లో వొక విశ్వవిద్యాలయం గానే భాసించింది.

తొట్టతొలుత సి.పి. బ్రౌన్ పరిష్కరించి, యింగ్లీషు అనువాదాలు కూడా జతపరిచి సంకలనం చేసిన ఆరువందలా చిల్లర 'వేమన పద్యాలు' (1829), అంతకు ముందు ఆయనే రచించిన 'ఆంధ్ర గీర్వాణ భందం' (1827)—యీ రెండు పుస్తకాలూ మద్రాసు కుంఫిణీ ప్రభుత్వ ఖర్చుతో ఆ మద్రాసు కాలేజీవారు ప్రచురించినవే. యివి అచ్చయింది ఆ 'కాలేజీ ప్రెస్'లోనే. తెలుగులో అచ్చయిన ప్రథమ పద్య గ్రంథం కూడా యీ వేమన పద్యాలే. అంతకు ముందు వేమనగూర్చి అంతగా పట్టించుకున్న దేశవిదేశీ పండితులు మరెవరూ లేరు.[1] అయితేమాత్రం యేం ? యింగ్లీషులోకి యింత విస్తారంగా అనువాదమై అంతర్జాతీయపరిధిలోకి వచ్చిన తెలుగుకవి కూడా మరొకడు లేడు. వేమనకు యీ విధంగా ప్రాణప్రతిష్ట చేసింది వొక విధంగా సి.పి. బ్రౌనే.

యిట్లా అచ్చయిన వేమన పద్య గ్రంథానికి సంపాదకుడైన బ్రౌన్‌కు బహుమాన పురస్సరంగానూ తదితరంగానూ యిచ్చిన హెచ్చుతక్కువ యాభై కాపీలు పోను, మిగతావి చాలామటుకు మార్కెట్లోకి రాకుండానే అంతర్ధాన మైపొయ్యాయి. ఆ కాలేజీ లైబ్రరీలో వొక మూల పాతకాగితాల కింద చుట్టి వేయబడినట్లు బ్రౌనే ఆ తర్వాత పదేళ్లకు తెల్సుకుని గుండెలు బాదుకోవలసి వచ్చింది. బ్రౌన్ మాటల్లోనే చదవ దల్చుకున్నవారికోసం వాటిని యధాతధంగా యిస్తున్నాను :

"In 1829 I had printed Vemana. As this author satirizes Brahmans they dislike or scorn his volume, and at their desire the College Board shelved it, and it was forgotten. About 50 copies were given me, and 450 disappeared. After ten years, I discovered these rolled up as waste paper in the library."

---

[1] ఫ్రెంచి మిషనరీ అబే దుబాయ్ వొకడున్నాడు. ఫ్రెంచిలో రాయబడి 1817 లో ప్రథమంగా వెలువడిన "Hindu Manners, Customs..." అనే యితని గ్రంథంలో వేమనగూర్చి కొంత ప్రస్తావన వస్తుంది. అయితే యీ దుబాయ్ గ్రంథం దాదాపు పోర్జరీ అనీ, అంతకు ముందు నాటి మరో ఫ్రెంచి మిషనరీ రాతల్లోనుంచి ముఖ్యమైన భాగాలు దొంగిలించి రాసిన గ్రంథమనీ యిటీవలి పరిశోధనలనుబట్టి తెలుస్తున్నది.

యెవరు చేశారీ పని? యీ పరిణామానికి కారణం? యిదేదో యాదృచ్ఛికంగా జరిగింది కాదనీ, వేమన మీద మన పండితలోకం పన్నిన వొక మూగ కుట్ర (conspiracy of silence) లో భాగమనీ శ్రీ నార్లగారంటారు.[2] కావచ్చు. ఆ తర్వాత యాభై యేళ్లకు వుత్పన్నమైన పరిణామాన్ని బట్టి చూచినప్పుడు యిది నిజమేననిపిస్తుంది. వేమనను పైకితెచ్చి ప్రత్యేకంగా ప్రచురించినందుకుగాను 'హిందూమత వ్యతిరేకి' అని తనకు ముద్ర పడిపోయినట్లు బ్రౌన్ రాసుకున్నాడు తన స్వీయ చరిత్రలో :

"For the last thirty years I never mixed with Hindu society, feasts or celebrations, and except those who worked with me I had few Hindu acquaintances. I was rarely visited by natives, and was considered a deliberate enemy to the popular creed. My publishing Vemana's diatribes against Brahmans, and my cherishing Jangam literature, which they shun, proved my antipathy to the Hindu idolatry."[3]

అయినా బ్రౌన్ వేమనను యింతటితో వదల్లేదు. 1839 లో మరికొన్ని వేమన పద్యాలు చేర్చి, మొదట్లో చేర్చిన యింగ్లీషు అనువాదాలు తీసేసి, మొత్తం వెయ్యినీన్ని చిల్లర పద్యాలు మళ్లీ విడిగా, ప్రభుత్వ ప్రమేయం పెట్టుకోకుండా వొక ప్రయివేటు ప్రెస్‌లో అచ్చువేయించాడు.[4] ఆనాటినుండి వేమన పద్య ముద్రణలు కొల్లలుగా పుట్టుకొస్తూ వచ్చాయి. తమిళంలోకూడా విశేషంగా అచ్చవుతూ వచ్చాయి. యిప్పటిదాకా యిన్ని ముద్రణలకు నోచుకున్న తెలుగుకవి కూడా మరొకడుండడు.

మన పురాణాలను గురించైతేనేమి, హిందూమత ధర్మాలను గురించైతేనేమి తర్కబుద్ధితో, కర్కశంగా విమర్శ చేస్తూ వేమన చెప్పిన పద్య పాఠాలు

---

[2] చూడు : 'Vemana,' V.R. Narla, New Delhi, 1969, పేజీ 15.

[3] చూడు : 'Some Account of the Literary Life of Charles Philip Brown' (printed for private circulation), London, 1866 ; and revised edition, London, 1872 ; and also 'Literary Autobiography of C.P. Brown,' ed., Bangorey, Tirupati, 1978, Pp. 58–59.

[4] మద్రాసులోని అమెరికన్ మిషన్ ప్రెస్ (పాపామ్ హవుస్) లో ముద్రణైంది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో యేర్పడి మూణ్నాళ్ల ముచ్చటగా బ్రతికిన 'యోగివేమన తెలుగు విజ్ఞాన కేంద్రం' తరపున బంగోరె సంపాదకత్వాన విపులమైన పీఠికతో యిది తిరిగి ముద్రణైంది 1980 లో.

కొన్నిట్ని మార్చిపారేసి కూటకరణాలు చేసి అచ్చువేయడం వెన్వేంటనే ప్రారంభమైనట్లు కూడా బ్రౌనే రాశాడు :

"There was also printed in the year Sarvari (that is, 1840) a small selection of 500 verses with a brief commentary in Telugu; but that is a paltry production by a bramin whose object has been to exclude all that bramins disapprove."[5]

అప్పటికి బాగా అచ్చుకు నోచుకున్న పద్యాలై తేనేమి; సరళమైన భాష, సూటిగా సాగే నడక, గుండెల్లో గాఢంగా నాటుకునే భావాలున్న పద్యాలు కావడంవల్లనై తేనేమి మన స్కూళ్లల్లో పాఠ్యభాగంగా వేమనను విధిగా చేర్చడం వొక రివాజై పోయింది. ఆధునిక విద్యాప్రణాళికలో వేమన వొక భాగమైపోయాడు. బైబిల్ బోధలతోబాటు, యీ వేమన పద్య బోధనకూడా వచ్చి చేరడం పుండుమీద కారం చల్లినట్లయింది మనవారికి. ప్రతిఘటన ప్రారంభమైంది. నెమ్మదిగా యిదొక వుద్యమరూపం దాల్చింది. మద్రాసు యూనివర్సిటీ యేర్పడిన 15 యేళ్లల్లో యీ వొత్తిడి మరింత తీవ్రతరమైంది. స్కూల్ పాఠ్యగ్రంథాల్లో వేమన పోలిన 'సెన్సిటివ్' మతచర్చలకు తావు కల్గించడ మనేది—దేశీయ మత భావాలను పరాయి ప్రభుత్వం పనిగట్టుకుని గేలి చేస్తున్నట్లయిందని 'విద్యావంతులు' కొందరిలో కదలిక కలిగింది.

మద్రాసు ప్రభుత్వ విద్యాశాఖ యీ విమర్శ ధోరణులను 'సీరియస్'గా తీసుకోవలసివచ్చింది. **Committee for the revision of English, Telugu and Tamil school books in the Madras Presidency (1872)** అనే పేరుతో వొక కమిటీని నియమించి పాఠ్య విషయాలను గురించి పరిశీలన జరిపించవలసివచ్చింది. యీ కమిటీకి స్వయంగా మద్రాసు విద్యాశాఖ డైరెక్టర్ **R. M. Macdonald** అధ్యక్షుడు. యీయన 1866 లోనే వేమనపట్ల హిందూ మతాభిమానుల్లో యేర్పడిన అభిప్రాయాలగూర్చి యిట్లా రాశాడు :

"...every true believer in Hindooism regards him (Vemana) with much the same feelings as an evangelical curate looks on

---

[5] చూడు : 'Essay on the Language and Literature of the Telugus' (rewritten in 1842). శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో వున్న సి.పి. బ్రౌన్ లండన్ రాతప్రతుల శాలూకు మైక్రో ఫిల్మ్ కాపీ ; **Mss. Eur. D. 290.**

Colenso. This feeling was very apparent when Vemana was first made a textbook in government schools. Both teachers and pupils did all they could to evade the order. In some instances the introduction of it into the classes, for which it was prescribed, was postponed under various pretences. In others the teachers took on themselves to omit certain verses on the ground that they contained profane attacks on their religion. Brahmans, in particular, most cordially detest this author, and in support of their view often point with triumphant scorn to the vulgarity of his style and the libertine character of his matter."[6]

యీ పాఠ్య గ్రంథాల పరిశీలన కమిటీలో సభ్యుడైన Henry Bowers వేమనగూర్చి యిట్లా వాదన ప్రవేశ పెట్టాడు :

"Coming to the Telugu books there is one regarding which there is a general chorus of disapproval among Hindu teachers, and that is – selection from 'Vemana – the poetical textbook for the third class ... the chief objections rest on the satire which it contains on points of Hindu practice and doctrine, and on the difficulty which teachers find in explaining the abstruser truths embodied in some of the stanzas. One Headmaster of a large school, an intelligent man and a graduate of the Madras University, has suggested that the book was originally adopted on the recommendation of the Missionaries, that 'it teems with views quite repugnant to Hindu feelings, and is calculated to create an impression that the Government is trying to proselytise the Hindu boys to Christianity'. One can well understand the dislike of Brahmans to the book and it is to be remembered that at least four fifths of our teachers are Brahmans. My own opinion is in its favour of its discontinuance, much as I approve of a good part of Vemana's teaching. But orthodox Hindus have as clear a right to complain of being called on to teach heresy as the clergy at home would have to complain of the

---

[6] చూడు : 'Madras Journal of Literature and Science' (1866) పత్రికలో R. M. Macdonald వ్యాసం. ఫ్రీ నార్ల సంకలనం చేసిన 'Vemana Through Western Eyes' (Madras, 1969)లో పునర్ముద్రణైంది.

introduction of some catechism of dissent into all the National Schools."[7]

వొక అధికారిగా హెన్రీ బవర్స్–విద్యావంతులలో చోటుచేసుకుంటున్న అభిప్రాయాలను, మత రాజకీయ సాంఘిక విషయాలను పరిగణనలోకి తీసుకుని–వేమన పద్యాలను పాఠ్య గ్రంథాల్లోనుంచి తొలగించమని సూచన చేయవలసివచ్చింది. To a European Vemana seems far in advance of his age అని శ్లాఘిస్తూనే.

Dr. J. Murdoch అనే మరో సభ్యుడు ఆ కమిటీవారి రిపోర్టుతో విభేదిస్తూ సమర్పించిన అసమ్మతి పత్రం (minute of dissent) లో వేమన గూర్చి అదే పాట పాడాడు :

"I quite agree with the decision about Vemana. Attacks on Vedas should no more be admitted into school books published by Government than attacks on the Bible. It is also unfair to introduce satirical remarks on Brahmans, requiring often to be taught by a Brahman. Vemana's denunciations of idolatry, etc., have nothing to do with Christianity. He was a Hindu Pantheist. The book ought to have been 'mutilated' long ago; but until very recently, the use of the knife in the educational department was reserved for Christian publications alone."[8]

మద్రాసు విద్యాశాఖ పరిధిలో వేమనపై వొకప్పుడు యింత రాజకీయ దుమారం రేగిందంటే ఆశ్చర్యపడనవసరంలేదు. దీని అవశేషాలు మనలో యింకా అప్పుడప్పుడూ బయటపడ్తూనే వున్నాయి. మన విద్యా ప్రణాళిక లోనుంచి బహిష్కరించి వేమనను వొక 'నిషిద్ధ కవి'గా కొంతకాలం తొక్కి పెట్టారు. యిందుకు రియాక్షన్‌గా కొన్నేళ్ల తర్వాత, వేమనను అభిమానించే శక్తులు ఆవిర్భవించడంలోనూ ఆశ్చర్యంలేదు. వీరిలో ముఖ్యులు కట్టమంచి రామలింగారెడ్డి.

Abbe Dubois (1817) దగ్గర్నుంచి **Murdoch (1872)** దాకా వేమన

7–8 చూడు : పైన పేర్కొన్న శ్రీ నార్ల సంకలన గ్రంథం.

గూర్చి ప్రస్తావించిన ముఖ్యమైన పాశ్చాత్య పండితులంతా యిట్లా యేక కంఠంతో వేమనపట్ల సంప్రదాయవాదులు ప్రదర్శిస్తూ వచ్చిన నిరాదరణను యేక సూత్రంగా చెబుతూ వచ్చారు. **Abbe Dubois** చెప్పిన మాటలు గమనించండి :

"Amongst the few Hindu works which are written in a free philosophical vein, and in which the Hindu religion and its customs are openly criticised, not one that I know of has been written by a Brahmin ... Tiruvalluvar ... Pattanattupillai ... Sarovignaimurti ... one of the most famous is Vemana, whose poems, originally written in Telugu, have since been translated into several other languages ... It is to be noticed that the authors of all these satirical and revolutionary works belong to recent times. If in earlier days any enlightened writers published similar works, the Brahmins have taken care that not a trace of them shall remain. Nowadays they rage against the authors we have mentioned, and speak of their works with contempt. They cannot, of course, succeed in destroying them, but they do everything in their power to prevent the reading of them."[9]

అయితే యీ వాక్యాలకు 80 యేళ్ల తర్వాత (1897 లో) నూతన అనువాదాన్ని తీసుకొచ్చిన **H.K. Beauchamp** వొక గమనికవంటి షరా చేర్చాడు, యీ ఫుట్ నోట్ రూపంలో :

"The last sentences of the Abbe's note are misleading, for these authors are held in great respect, and are much read by educated Brahmins. These latter must be distinguished from the purely priestly class of Brahmins, whose interest it may be to dissuade people from studying these works."[10]

1897 నాటికి పాశ్చాత్య విద్యా ప్రాభవం మూలంగా పరిస్థితి మారిందనుకొందామంటే ఆ మరుసటి సంవత్సరమే **Madras Christian College**

---

9 చూడు : 'Hindu Manners, Customs and Ceremonies'. Dubois, Abbe J.A London (1972 print), pp. 274–75.

10 అదే వుస్తకం పేజీ 275.

Magazine (1898) లో వేమనగూర్చి తరచి చెప్పిన W.H. Campbell యిట్లా అన్నాడు :

"...although the Brahmans have always been bitterly opposed to his (Vemana's) teaching and still speak contemptuosly of his writings, the common people idiolize him and hold his name in such reverence that a reference to one of his verses is considered quite sufficient to settle any question at issue."

యిందులో ఆఖరు వాక్యం ప్రత్యేకించి గమనించదగింది—మనవాళ్లల్లో మత విషయాల్లో వివాదమొచ్చి కక్షలు కేసులు జరిగినప్పుడు యేదో వొక వేమనపద్యంతో వొక పరిష్కారాన్నీ తిరుగులేని తీర్పునూ సాధిస్తూ వచ్చారనేది గమనించాలి. సరిగ్గా Abbe Dubois ఆంగ్లానువాదం వెలువడిన సంవత్సరమే—1817 లో—చిత్తూరు జిల్లా అదాలత్ కోర్టులో వొక కేసు తీర్పు వెలువడింది. వెల్లయాచారి, సుబ్బాచారి వగైరా విశ్వబ్రాహ్మణులకు—అరుణాచలం, పంచాంగం నారాయణయ్య వగైరా బ్రాహ్మణ పురోహితులకూ జరిగిన ఒక కేసు—విచారణ సందర్భంలో విశ్వబ్రాహ్మణుల తరఫున జరిగిన చర్చలో వజ్రసూచి వుపనిషత్తులతోబాటు వేమన పద్యాలనుంచి కూడా సాక్ష్యాధారాలు చూపించి తమ వాదం వినిపించి కేసు గెల్చుకున్నారు.[11] సరిగ్గా యీ విషయాన్నే దృష్టిలో పెట్టుకుని Campbell ఆ వాక్యం రాశాడా అనిపిస్తున్నది. యిట్లా మన చరిత్ర పుటల్లో వేమనగూర్చి యెన్ని దాఖలాలు లభిస్తున్నట్లు ?

వేమనను—ప్రత్యేకించి మత దూషణ వున్న ఆయన పద్యాలను పాఠ్య గ్రంథాల్లోనుంచి తొలగించివేయాలన్న నిర్ణయించేసిన textbooks revision committee రిపోర్టు వెలువడిన తర్వాత, ఆయన్ను సాక్షాత్తు వొక విశ్వవిద్యాలయ ప్రాంగణంలోకి మళ్లీ యీ రూపేణా ఆహ్వానించే నాటికీ—యీ మధ్య గడిచిన యాభై యేళ్ల కాలవ్యవధిలో—దేశంలో యెన్నో సాంఘిక

---

[11] చూడు : "విశ్వబ్రాహ్మణ కులోత్సాహ" (హిస్టరీ అఫ్ విశ్వబ్రామిన్స్) ; సంపాదకుడు – బి. పండిట్ నారాయణ రావ్‌జీ శాస్త్రి శివసాగర్ (మూడుభాగాల ఆంగ్ల గ్రంథం) ; పూనా, 1921 (నాలుగో యెడిషన్) రెండో అధ్యాయం, పేజీలు 1 – 49. యీ చిత్తూరు అదాలత్ కోర్టు తీర్పు తెలుగులో కూడా విడిగా గ్రంథరూపంలో వచ్చింది.

రాజకీయ పరిణామాలు జరిగాయి. జాతీయోద్యమం, దానికి సమానాంతరంగా బ్రాహ్మణేతరోద్యమం తెలుగునేలను దద్దరిల్లజేస్తూ వచ్చాయి. జాతి జనులను కదలించివేస్తూ వచ్చాయి. రాజకీయ వుద్యమాల్లో ఆర్థిక లక్ష్యాలు స్పష్టం కాజొచ్చాయి.

వేమనకు మన 'విద్యారంగం'లో మళ్లీ లభించిన యీ ఘనమైన గుర్తింపును యీ పరిణామక్రమంలో చూచి నప్పుడే అసలు విషయాలు ఆకళింపుకు వస్తాయి.

అయితే యిక్కడకూడా సి.ఆర్. రెడ్డి ప్రథముడేమీ కాదు. ఆంధ్రా యూనివర్సిటీలో యీ వేమనోపన్యాసాలు యేర్పాటుచేయడానికి పూర్వం ఆరేళ్ల ముందు — మద్రాసు విశ్వవిద్యాలయంలో చిన్న స్థాయిలో నైనా వేమనకు వొక స్థానం లభించింది.

Powell and Morehead Vernacular Prize for 1922 అనే పేరుతో ప్రెసిడెన్సీ కాలేజీ పక్షంగా వొక ప్రకటన వచ్చింది. **A critical review of the works of Potana and Vemana with special reference to the religious, social and political conditions of their age**— అనే విషయంపై ఆ కాలేజీ పట్టభద్రులైన విద్యార్థుల స్థాయిలో వచ్చిన వుత్తమ తెలుగు వ్యాస రచయితకు 150 రూపాయల బహుమతి ప్రకటించారు.

అపూర్వమైన యీ సాహిత్య వ్యాస రచన పోటీకి సంబంధించిన నిబంధనలు, యితర వివరాలు పక్క పేజీలో పరికించండి.

THE PRESIDENCY COLLEGE

The Powell and Morehead Vernacular Prize for 1922

Subject of Essay:

A critical Review of the works of Potana and Vemana with special reference to the Religious, Social and Political conditions of their Age.

CONDITIONS

1. The competition is open to all students who have graduated from the Presidency College provided that (1) they were students in the Senior Department of the said College of at least two years' standing and (2) that at the time fixed for the competition they are graduates of not more than five years' standing.

2. The essay must be in Telugu.

3. The essay must be neatly and legibly written on thick English foolscap on one side of the paper only.

4. The writer will be required to attach to his essay a declaration in the following terms:
"I hereby declare upon my honour, that in writing this essay I have not received assistance from any one, nor have I referred to works other than those mentioned below."

5. The essay must reach the Principal not later than the 1st August, 1922.

6. The value of the Prize is Rs. 150/-.

The Presidency College, Madras
11th March, 1921

ACTING PRINCIPAL

యీ తెలుగు వ్యాస రచన పోటీకోసమైనా భాగవతకర్త పోతన్నతో తులనాత్మక పరిశీలనకు తెలుగులో అంతమంది కవులుండగా వేమనను ప్రత్యేకంగా తీసుకొచ్చి ఆ శీర్షికను సూచించిన వ్యక్తి యెవరై వుంటారు? ప్రెసిడెన్సీ కాలేజీ తెలుగు 'ప్రొఫెసర్'గా వావిలికొలను సుబ్బారావు పదవీ విరమణ తర్వాత అక్కిరాజు వుమాకాన్తం బార్జి తీసుకున్న కొత్తలోనే ప్రకటితమైన పోటీ కాబట్టి అక్కిరాజువారే యీ శీర్షికను సూచించి వుంటా డనుకోవాలి.

తన "కవిత్వతత్వ విచారం"లో ప్రబంధకవుల ధోరణులను దాదాపు సమూలంగా చెడదిట్టిన సి. ఆర్. రెడ్డి వేమనకు పెద్దపీట వేసినట్లుగానే, అక్కిరాజు వుమాకాన్తం తన "నేటికాలపు కవిత్వం"లో ఆధునిక కవులుగా చెలామణిలోవున్న వారందరినీ కట్టగట్టి చెడతిడుతూ, 'తత్వజిజ్ఞాస సాధి కరణం'లో వేమనను జ్ఞానమార్గ కవిగా శ్లాఘించాడు.

అంతేకాదు 13-5-1923 ఆదివారంనాడు చెన్నపురి జస్టిస్ ప్రింటింగ్ భవనంలోని 'న్యాయదీపిక' కార్యాలయంలో జస్టిస్ పార్టీయులు జరిపిన 'వీరేశలింగం సంస్మరణ సభ'లో మాట్లాడిన వక్తలు డాక్టర్ నటేశ మొదలియార్, పింజల సుబ్రహ్మణ్యశెట్టి, గౌనాల రామమూర్తి, వాకాటి వీర రాఘవరెడ్డి, నే. ముద్దుకృష్ణనాయుడు, కె.వి. రమణయ్య ప్రభృతులు వీరేశ లింగానికి అంజలి ఘటిస్తూ "(వీరేశలింగం) బ్రాహ్మణేతరుల యందద్భుత మైన వికాసమును కల్గించి యుండిర"నీ, ఆయన "పరిశ్రమ బ్రాహ్మణేతరుల కెక్కుడు సాయపడె"ననీ వీరేశలింగాన్ని వొక చిన్నసైజు జస్టిస్ పార్టీయుణ్ణిగా చేసి మాట్లాడినమీదట, ఆ సభకు అధ్యక్షత వహించిన అక్కిరాజు వుమాకాన్త విద్యాశేఖరులు వొక religious and philosophical turn యిచ్చి మాట్లాడిన మాటలు ప్రత్యేకించి గుర్తించదగ్గవి:

"బ్రాహ్మణుల దోషములను శ్రీ వీరేశలింగం పంతులుగారు చూపించి రనిరి. కొందరు బ్రాహ్మణులు శ్రీ పంతులుగారి పుస్తకములను అణిచివేయ యత్నించిరని చెప్పిరి.....అయితే అది అకృత్యమని నేను మిక్కిలి వగచు చున్నాను.....బ్రాహ్మణేతరులు వికాసము జెంది విజ్ఞాన విభవోన్నతులై బ్రాహ్మణులతో సమాన ప్రతిపత్తిని సమాన ధర్మములను ఆకాంక్షించు

దినములు ఒకప్పుడుకాకున్న ఒకప్పుడు రాగలవని బ్రాహ్మణు లెరిగియుండినను ఎరిగి యుండకపోయినను 'ఏ కులమైతే ఏమిర బ్రహ్మం, నాకుల మడిగే'వన్న వాక్యములు శ్రీ బ్రహ్మమత మును నుంచి ఉద్గతమైన నిమిషము....వా స్తవముగ గర్వపడదగిన సమయమని నే ననుకొనుచున్నాను....బ్రహ్మముగారు, సిద్ధప్ప, వేమనయోగి చేసిన బోధలకంటె బ్రహ్మసమాజము వినిపించిన నూతన మత సందేశము లేదు. వంగీయ మగుటవలన విదేశీయమును అసలు ప్రచ్ఛన్న క్రైస్తవమును అగు బ్రహ్మసమాజమును ప్రాపుగొనుట కంటె, శ్రీ బ్రహ్మము, వేమన ప్రభృతుల పరంపరను అవలంబనముగా గొని ఆ పునాదుల మీద మత సంఘ బోధలను వినిపించినచో అవి ఆంధ్ర ప్రజలయం దెక్కువ ఫలవంతము లై యుండునని అనుకొందును...."[12] యీ మాటల్లో వుమాకాన్తం వేమనాభిమానం వెనకగల జాతీయతాత్విక మూలాలను అర్థం చేసుకోవచ్చు. దేశీయతత్వధారలో వేమనను యిముడ్చుకోవాలనే ప్రగాఢ ప్రయత్నం కనపడ్తుంది. యేదో విదేశీయమైన భావనతో వేమనను మెచ్చుకోవడంగాక, దేశీయమైన భావ వాహినిలో భాగంగానే వేమనను పరిగణించే యీ ధోరణి ఆనాటికి కొత్తదే.

వేమన బోధలపట్ల యింత మౌలికమైన 'దేశీయ' అభిమానాన్ని ప్రదర్శించిన అక్కిరాజు వుమాకాన్తం తప్ప ఆ వ్యాసరచన పోటీకి ఆ వేమన విషయాన్ని మరొకరు సూచించివుండివుండరని తీర్మానించుకోవలసి వుంటుంది. ఆ పోటీకి తెలుగు యువ వ్యాసకర్త లెందరు పాల్గొన్నారో, వేమనపై అభిప్రాయాలు వెలిబుచ్చారోయేమోకానీ, వారిలో బహుమానం గెల్చుకున్నవారు ఆ తర్వాత తర్వాత అధునిక తెలుగు చరిత్ర వుత్తమ పరిశోధకులుగా విఖ్యాతిగన్న శ్రీ దిగవల్లి వెంకట శివరావుగారు.[13]

దీనికి సమానాంతరంగానే వంగూరు సుబ్బారావు 'వేమన' అచ్చవుతూ వుణ్ణింది. అది 1922లోనే వెలువడింది. దీన్ని గురించే **Vanguri**

---

[12] చూడు: ఆంధ్ర(దిన)పత్రిక రుధిరోద్గారి సంవత్సర వైశాఖమాస బహుళ 30 మంగళవారం సంచిక.

[13] శివరావుగారి యీ బహుమతి వ్యాసం 1924లో క్రౌన్ సైజులో కాస్త పెద్దటైపులో 65 పేజీల పుస్తకంగా అచ్చయింది. యీ పుస్తకాన్నే ఆయన నాల్గేళ్ళ తర్వాత ఆంధ్రపత్రికలో వేమనో పన్యాసాల ప్రకటన వెలువడిన మీదట సి.ఆర్. రెడ్డికి పంపించారు (చూడు: లేఖల విభాగంలో ఆ జాబు).

Subba Rao's book is one of the most important contributions to the subject of Vemana—అని సి. ఆర్. రెడ్డి రాశాడు. యీ వంగూరి పుస్తకంపై రాజమండ్రి ట్రైనింగ్ కాలేజీలో కెమిస్ట్రీ లెక్చరర్‌గా పనిచేస్తుండిన వేమూరి విశ్వనాథశర్మ ఆంధ్ర దినపత్రికలో సీరియల్‌గా సమీక్షావ్యాసాలు ప్రకటించాడు. వీటిని సి.ఆర్. రెడ్డి చదువుతూ వుండడమే గాకుండా, ఆయనతో అప్పుడప్పుడూ వేమనగూర్చి చర్చిస్తూ వచ్చాడనికూడా అనుకోవాల. ఆ చర్చల్లో కొన్ని కొత్త విషయాలు స్ఫురిస్తూ వచ్చాయి గనుకనే విశ్వనాథ శర్మతో సంప్రతించవలసిందిగా తన జాబుల్లో రాళ్లపల్లిని అదే పనిగా హెచ్చరిస్తూ వచ్చాడు సి.ఆర్. రెడ్డి.

సి.ఆర్. రెడ్డిలో మనం అనుకునే యీ వేమనాభిమానం అనేది హఠాత్తుగా ఆకాశంలోనుంచి వూడి పడ్డదేమీ కాదు. వొక సహజ క్రమం, క్రమ పరిణామం గోచరమవుతాయి.

మద్రాసు క్రిశ్చియన్ కాలేజి విద్యార్థిగా వున్నప్పుడు 1899 లో శ్రీమదాంధ్ర భాషాభిరంజనీ సమాజంవారు జరిపిన పోటీకి సి. ఆర్. రెడ్డి సమర్పించి నెగ్గిన ఖండకావ్యం 'ముసలమ్మ మరణం' నాందీ పద్యాలలో తిక్కన, సూరనల తర్వాత వేమనను యీ క్రింది విధంగా స్మరించనిదే ముందుకు సాగలేదు :

"కవికుల బ్రహ్మ దిక్కన గణన చేసి
సూరనార్యుని భావంబు సొంపు బొగడ
వేమనమహాత్ము సహజ విద్యామహాత్ము
మొక్కి, కవన మొనర్పంగ బూనినాడ."

వేమన పద్యాలలోని సారళ్యం, సూటిదనం, వుజ్వల భావనాశక్తి, తార్కికధోరణి, హేతువాద బలిమి మొదలైన గుణాలు ఆయన్ను బాగా ఆకట్టుకుని వుండాల చిన్ననాటనే. 'ముసలమ్మ మరణా'నికి ముందు ఆయన వేమన పద్యాలను అనుకరిస్తూ కొన్ని పద్యాలు రచించినట్లున్నది :

"As regards my imitation of Vemana (very poor ones they were), they are, I am glad to say, completely lost. I don't know what became of them and I don't think they are worth the

trouble of a search at Chittoor''—అని రాశాడంటే, అది తన మరీ బాల్య కవిత్వమే అయివుండాల.

మద్రాసు క్రిశ్చియన్ కాలేజీ మేగజైన్ (1898) లో **A.D. Campbell** వేమనపై రాసిన సుదీర్ఘ వ్యాసం ఆ కాలేజి విద్యార్థిగా సి.ఆర్. రెడ్డి చదివి ప్రభావితుడై వుంటాడు : ''.....**Mr. Campbell of Jammalamadugu wrote an important essay on Vemana which appeared in the Christian College Magazine...**'' అని రాళ్లపల్లికి ప్రత్యేకంగా గుర్తు చేశాడు.

యిక, లండన్ కేంబ్రిడ్జినుంచి చదువు ముగించుకుని వచ్చిన తర్వాత 1914లో గ్రంథ రూపంగా ప్రకటించిన 'కవిత్వతత్వ విచారం'లో వేమనకు ప్రముఖ స్థానమే యిచ్చాడు. చెప్పింది నాలుగు మాటలే అయినా, వేమనగూర్చి తనకున్న ఘనమైన అభిప్రాయాలను నిష్కర్షగా చెప్పాడు. ఆ చెప్పిన వాక్యాలే తెలుగులో కొత్తరకం సాహిత్య విమర్శకు పాదులు తీశాయి. అంత పెద్ద గ్రంథంలో వేమన కవిత్వతత్వాన్ని ముక్తసరిగా మౌలిక ధోరణిలో పరామర్శించిన వాక్యాలు యీ గ్రంథం ఆఖర్లో చూడవచ్చు.

దీనికి కొంచెం అటుయిటుగా మద్రాసులో జస్టిస్ పార్టీ ఆవిర్భావం, బ్రాహ్మణేతరోద్యమం, కులసంఘాల అవతరణ – విశ్వబ్రాహ్మణసంఘం, వైశ్య సంఘం, కమ్మసంఘం, రెడ్డిసంఘం–యిత్యాదిగా యేర్పడి విడివిడిగా సభలు, సమావేశాలు జరిపిస్తూ వచ్చారు. విద్యకోసం, సాంఘిక న్యాయంకోసం, సమాన ప్రతిపత్తికోసం యీ వర్గాలవారు సాగించిన యాత్రలో – బ్రాహ్మణేతర జనంలో వొక నూతన జాగృతిని రేకెత్తించడానికి వేమనను వొక ఆయుధంగా వుపయోగించుకుంటూ వచ్చారు.

మద్రాసులో జస్టిస్ పార్టీ–బ్రాహ్మణేతరోద్యమం యేర్పడడానికిముందే–మైసూర్లో బ్రాహ్మణేతరుల కులసంఘాలు–ముఖ్యంగా వక్కలిగర్ వుద్యమ రేఖలు బలంగానే కనపడ్తున్నాయి. వీటితో సి.ఆర్. రెడ్డి తాదాత్మ్యం చెందుతూ యీ వుద్యమంలో వొక 'మొగేదారు'గా వుంటూవచ్చినట్లు కొన్ని స్పష్టమైన దాఖలాలే కనపడ్తున్నాయి.

1908 డిసెంబర్ 27న బిజాపూర్ జిల్లా దేవనాలలో జరిగిన బొంబాయి రాష్ట్ర రెడ్ల సాంఘిక విద్యామండలి రెండవ వార్షిక సమావేశం (The second annual conference of the social and educational league of the Reddies of the Bombay Presidency) లో సి. ఆర్. రెడ్డి చేసిన అధ్యక్షోపన్యాసంలో వేమనగూర్చి ప్రముఖంగానే ప్రస్తావించాడు.[14]

మద్రాసు జస్టిస్ పార్టీకి చెందిన బ్రాహ్మణేతర నాయకులంటే వొక అపప్రధ వుంది. మొత్తం బ్రాహ్మణేతరులైన వారినందరినీ కూడగట్టుకొని రావల్సినవారు బ్రిటిష్‌వారి పెంపుడు బిడ్డలైపోయి, జాతీయోద్యమం నుండి బండగా వీలిపోయి, రాజ్యాధికారంలో నాలుగు యెంగిలి మెతుకులు చేజిక్కించుకొనేముందే అసలురూపం బహిర్గతమయిపోయి 'పంచముల'వంటి అడుగుశ్రేణివారిని బొత్తిగా మర్చిపోయి, దేశీయ భూస్వామ్య వర్గాల కర్మ కాండకు మారుపేరుగా నిల్చిపోయారనే పేరు సంపాదించుకున్నారు. కర్ణాటకలో వున్నంతవరకు యిందుకు వొక చిన్న మినహాయింపుగా మెలిగినవాడయ్యాడు సి.ఆర్. రెడ్డి. వక్కలిగర్‌లను, లింగాయత్‌లను, కడకు ముస్లిమ్‌లను 'ప్రజా మిత్రమండలి' గొడుగు కింద కొంతకాలం వరకైనా కూడగట్టుకు రావడానికి ప్రయత్నించడమే గాకుండా, శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారన్నట్లు మైసూరు విద్యాశాఖాధికారిగా "అంటరానివారని అణగద్రొక్కబడిన హరిజనులకు తొలదొల్త పాఠశాలా ప్రవేశమునకు అవకాశము గలిగించిన హరిజన బంధువు" అనిపించుకోగల్గాడు రామలింగారెడ్డి.[15]

బెంగుళూరులో సి.ఆర్. రెడ్డి విద్యాశాఖాధికారి (Inspector General of Education) గా హరిజనులకు విద్యాద్వారాలు తెరిపించి, సవర్ణుల సరసన పాఠశాలా ప్రవేశం కల్గించి వారిలో యెంతటి ఆశలు రేకెత్తించాడో– ఆ సంఘ ప్రముఖుడైన హైదరాబాదు, ఆది హిందూ (అంటే, పంచముల) మహాజన సేవాసమితి నాయకుడు యం.వి. భాగ్యరెడ్డివర్మ 19–6–21 న

---

[14] చూడు: అనుబంధ విభాగం. సి.ఆర్. రెడ్డి ఆంగ్లోపన్యాసాన్ని వక్కలిగర సంఘ ప్రముఖులు బెంగుళూరు పుట్టయ్య కన్నడంలోకి అనువదించి ఆ మహాసభలో చదివాడు. అప్పటికి సి.ఆర్. రెడ్డి మైసూరులో అసిస్టెంట్ యిన్‌స్పెక్టర్-జనరల్ ఆఫ్ యెడ్యుకేషన్‌గా వుంటుండినాడు.

[15] శ్రీ గొర్రెపాటి వెంకట సుబ్బయ్య గ్రంథం "డాక్టర్ సి.ఆర్. రెడ్డి" (విజయవాడ, 1963), పేజీ 60.

సి.ఆర్. రెడ్డికి రాసిన లేఖలోని యీ కింది వాక్యాలు సాక్ష్యమవుతాయి : "దీన ఆది హైందవ జాత్యోద్ధారకా....నమస్కారములు. తమ జీవితము ధన్య మైనది. యుగములుగ అణచబడి దిక్కు గానక ముక్తికొరకు వీక్షించు దీన జనములకు దిక్కై, జన్మహక్కులు నిప్పించుటకు బద్ధకంకణము కట్టుకొనిన దాతలై తమ అధీన రాష్ట్రములకు అభయదాన మొసగి, స్వార్థపరులగువారికి పాఠమునొసగు పరమాచార్యుడవు....బెల్గామ్ బ్రాహ్మణేతర మహాజనసభకు వెళ్లియుంటిని....తమ రాష్ట్రములోని, పంచములను పిలువబడువారిని యికముందు 'ఆది కర్ణాటకుల'ని పిలుచుటకు తగిన యేర్పాట్లు చేసినచో వారి ఆత్మగౌరవము నిలిపిన వారలగుదురని వేడుచున్నాడను...."[16]

యిక, నెల్లూర్లో 1920 మే నెల 29–31 తేదీల్లో జరిగిన చతుర్థ రెడ్డి మహాసభల్లో వేమన పేరుమీదుగా యేటేటా జయంతి సభలు జరుపు తుండాలని యేకంగా వొక తీర్మానం నెగ్గించడానికి కారకుడయ్యాడు సి.ఆర్. రెడ్డి : **"That this conference urges the community to celebrate the birthday of Vemana and observe it as a communal festival."**[17]

యీ సభలకు అధ్యక్షుడుగా మైసూరునుండి సి.ఆర్. రెడ్డి సపరివారంగా వచ్చి చేసిన ప్రారంభోపన్యాసం (దీన్ని 'వుపన్యాసం' అనకుండా, కన్నడ ప్రభావంలో 'అధ్యక్షుని వచనము' అన్నాడు)[18] లో వేమనగూర్చిన ప్రస్తావన గమనించ తగింది :

"కొన్ని విధముల జూచిన, మన వంశములో నితనికి (వేమనకు) మించినవాడు లేడు. భావనాశక్తి మొదలగు కవితాలక్షణములబట్టి విచారించిన,

---

16 చూడు : న్యూఢిల్లీ, నెహ్రూ మెమోరియల్ లైబ్రరీలోని సి.ఆర్. రెడ్డి పర్సనల్ పేపర్స్ ; ఫైల్ నెంబర్ : 41/1921.

17 పైన పేర్కొన్న సి.ఆర్. రెడ్డి పర్సనల్ పేపర్స్ ; ఫైల్ నెంబర్ : 75/1920–21.

18 యీ వుపన్యాసం వొక చిన్న పుస్తకం (క్రౌన్ సైజులో చిన్న టైపులో 40 పేజీల పుస్తకం) గా ఆంధ్రపత్రికా ముద్రాక్షరశాలలో అచ్చయింది కూడాను. యీ వుపన్యాసం గూర్చి ప్రస్తావిస్తూ శ్రీ గొట్రెపాటి వెంకటసుబ్బయ్యగారు తన సి.ఆర్. రెడ్డి గ్రంథంలో "1920 సంవత్సరము నాటికి ఆయనకు ప్రజాదృష్టి యేర్పడుట గమనించదగిన విషయము. ఇంతవరకు యీ దృక్పథముతో మాట్లాడినవారు లేరు..." అన్నారు. నిజమో కాదో రాజకీయ శాస్త్రరీత్యా పరిశీలించి నిగ్గు తేర్చవలసివుంది.

వీనికిమించిన కవిలేడని చెప్పవచ్చును. కవిత్వతత్వవిచారమందును అనంత కృష్ణశర్మగారు వ్రాసిన వేమన పద్యముల పీఠికయందును ఈ మహాకవియొక్క కళావిశేషములు కొంతకుకొంతకు విమర్శింపబడియున్నవి. కాని యవి నిశ్శేషములుగ నింకయు బ్రదర్శింపబడియుండలేదు."

1920 నాటికి సి.ఆర్. రెడ్డి దృష్టిలో వేమనపై తెలుగులోవున్న **critical literature** ఆపాటిదే. నిజానికి అంతే కూడాను. వావిళ్లవారి వేమన పద్యాల యెడిషన్ (1917)కు రాళ్లపల్లి రాసిన పీఠిక పట్ల కట్టమంచికి వొక గురి యేర్పడి వున్నట్లు యీ ప్రస్తావనబట్టి అర్థం చేసుకోవచ్చు. వేమనపై మరింత లోతుగా 'నిశ్శేషంగా' అన్ని విషయాల పైన అకడమిక్ పరిశోధన చేయిస్తే బావుణ్ణనే తలంపు సి.ఆర్. రెడ్డిలో ఆపాటికే వున్నట్లు స్పష్ట మవు తుంది. అది క్రమంగా బలపడుతూ వచ్చి, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రాళ్లపల్లిచేత చేయించడానికి దారితీసిందనుకోవాలి.

యీ సభలు ముగిసిన మరురోజు 1920 జూన్ 1 న నెల్లూర్లోనే జరిగిన కార్యవర్గం సమావేశంలో—రెడ్డి జనసంఘానికి వొక ముద్ర—మొహరును—వేమనసూక్తిపరంగా తయారుచేయాలనే తీర్మానం గమనించదగ్గది : **"That a motto to the Sangha be chosen by Mr. C.R. Reddy preferably from Vemana."**[19]

ఆ తర్వాత 1920 జూలై 23 తేదీన మునగాల రాజాభవనం (మద్రాసు)లో జరిగిన కార్యవర్గంవారి మరో తీర్మానంకూడా పరిగణనకు తీసుకోవలసి వుంటుంది :

"Resolved (1) that the 19th of January be declared as the Jayanti of Vemana and that the committee should appeal to all the Reddies including students in hostels to observe that day as a communal festival and that arrangements should be made for the delivery of lectures on and recitations from Vemana and for the collection of funds in aid of the Sangha which should be sent to the administrative secretary; (2) that the

---

19 చూడు : హైదరాబాదు రెడ్డి హాస్టల్ భవనంలోని రెడ్డి జనసంఘం కార్యాలయంలో లభ్యమవు తున్న ఆ సంఘం తాలూకు పాత 'మినిట్స్ బుక్.'

thanks of the committee be conveyed to Mr. Bodireddy Ranga Reddy, Adyar, for the assistance given by him in ascertaining the date of the Jayanti of Vemana."[20]

యీ తీర్మానాలు జరిగేటప్పుడు కార్యవర్గంలో ప్రధాన సభ్యుడుగా సి.ఆర్. రెడ్డి హాజరయ్యే వున్నాడు. యీ వేమన జయంతి తీర్మానం మొత్తానికి వొక తారకమంత్రంగానే పనిచేసినట్లున్నది. అనేకచోట్ల వేమన పేరు మీదుగా సభలు జరగడం, ఆయన 'చిత్రపటాన్ని' వూరేగించడం, హాస్టళ్లు–గ్రంథాలయాలు వంటి సంస్థలు నెలకొనడం ప్రారంభమైంది.[21] యిట్లా పెక్కుచోట్ల జరుగుతూ వచ్చిన వేమన జయంతి సభల సందర్భంగా 'వేమన భిక్ష' పేరుతో అణాబేడా చందాలు పోగుచేసి మాతృసంస్థ రెడ్డిజనసంఘానికి పంపేవారు. 1920–21 వార్షిక రిపోర్టు ప్రకారమైతే మొదటి సంవత్సరంలోనే రు. 96–15–0 వసూలైంది. ఆంధ్ర విశ్వవిద్యాలయం యీ వేమనో పన్యాసాలు యేర్పాటుచేయడానికి యేడాది ముందుకూడా రాయవరం గ్రామంలో జరిగిన వేమన జయంతినాడు వసూలైన 'వేమన భిక్ష' రు. 4–5–0 రెడ్డి జనసంఘం కోశాధికారిగావున్న కట్టమంచి రామలింగారెడ్డికి బెజవాడకు పంపినట్లు పత్రికా వార్త.[22] వేమన జయంతిని జరపవలసిన విధానంగూర్చి ప్రబోధిస్తూ సి. ఆర్. రెడ్డి ప్రకటించిన **An Address on Hostels** అనే వ్యాసంలో చేసిన సూచనల భాగాన్ని ప్రత్యేకంగా అనుబంధ విభాగంలో చూడ మనవి.

ముక్తసరిగా చెప్పుకోవాలంటే ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్‌గా సి.ఆర్. రెడ్డి వేమనపై వుపన్యాసాల పథకం యేర్పాటు చేయా

---

[20] పైన పేర్కొన్నదే 'మినిట్స్ బుక్'. వేమన జయంతి యే తేదీన జరపాలనే వివాదం అప్పట్లో రాయవరం నుండి మలిరెడ్డి సత్తిరెడ్డి సంపాదకత్వాన వస్తుండిన 'రెడ్డి రాజు' పత్రికలో యెడతెగకుండా మొదటి వొకటి రెండేళ్ళు నెలనెలా పరంపరగా ప్రకటితమైంది. యీ బోడిరెడ్డి రంగారెడ్డి వింత సాక్ష్యంకూడా అందులోనే అచ్చయింది.

[21] హైదరాబాదులో 'వేమన గ్రంథాలయం' అని వొకటి 1923 లో యేర్పాటై అక్కడ యేటేటా వేమన పేర వుపన్యాసాలు జరుగుతుండేవి. నాంపల్లి సమీపంలో 'వేమానాంధ్ర భాషా నిలయం' పేరుతో యిది నేటికీ వుంది. గాడిచర్ల సూర్యప్రకాశరావు (యం.యె.యల్.టి.) ఆ రోజుల్లోనే వేమనగూర్చి ఆధునిక అవగాహనతో వుపన్యసించాడు. యిది 'రెడ్డిరాజు' పత్రిక (1924 యేప్రిల్ సంచిక)లో అచ్చయింది.

[22] చూడు: 'రెడ్డిరాజు', 1927 ఫిబ్రవరి సంచిక.

లనుకోడానికి నేపథ్యంలో సంకీర్ణంగా పనిచేసిన చారిత్రక శక్తులు స్థూలంగా యివన్నమాట. అలనాడు వేమన పద్యాలను విద్యాప్రణాళికనుండి తొలగించి; వేమనను కవుల జాబితాలోకి, తెలుగు సాహిత్య చరిత్రలోకి రానీకుండా చేయాలని జరిగిన సంప్రదాయజ్ఞుల ఆ 'మూగకుట్ర'కు రియాక్షన్‌గా వేమనను వొక అకడమిక్ పరిధిలో పరిశీలింపజేసి ఆయన కవిత్వానికి, భావనకు ప్రతిష్ఠ చేకూర్చి లోగడ జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలనే అభ్యుదయవాదుల పెను ప్రయత్నంగా యీ వేమనోపన్యాసాల యేర్పాటును భావిస్తే 'సున్నకు సున్న హళ్లికి హళ్లి'గా సరిపోయిందనుకోవచ్చు.

Blank page

C. R. Reddy's Letters

Blank page

Andhra University
Bezwada
9th Feb. 28

Dear Sarma garu,

Many thanks for the copy of your presidential address at the music conference held at Anantapur. I heard every one give it the highest praise, which naturally gratified me very much.

Why don't you apply for our Vemana Special Lectureship? Mr. V. V. Sarma of the Training College, Rajahmundry, has promised to hand over to the lecturer that may be chosen some of the materials he has collected. It is his theory that much of Vemana's philosophy is based on the Tantric system (*Avadana Kalpalatha, etc.*) and it is only by the application of the Tantric Key that you can unlock Vemana fully. He has also a few notes on the textual criticism of Vemana's works. We have raised the honorarium to Rs. 350/– plus travelling allowance and daily batta. I am anxious that the lectures should be a success and that they should include a comparative study of the Kural and Sarvagna and the popular protestant literature in Telugu like the songs of Potuluru Veera Brahmam, etc.

Yours sincerely,
C. R. REDDY

Rallapalli Anantakrishna Sarma garu
Telugu Pandit, Maharajah's College
Mysore

Andhra University
Bezwada
16th April 1928

CONFIDENTIAL

My dear friend,

You have been selected by the Syndicate for the Vemana Lectures. I hope you will make them the classic delivery on the subject both from the point of view of matter and of style.

Mr. V. V. Sarma, Lecturer, Training College, Rajahmundry, has some materials bearing on Vemana, and if you write to him, I am sure he will give them to you. You must consult Brown's edition, Vanguri Subbarao's Life of Vemana and all the extant literature on the subject. About the year 1901 or 1902 (sic. 1898) Mr. Campbell of Jammalamadugu wrote an important essay on Vemana, which appeared in the Christian College Magazine.

In dealing with the subject, I would advise you to omit the word *hasyagadu*. We must deal with the nature and scope of satire or *parihasa rasa* in *sahitya*; the different varieties of *parihasa*; why *parihasa rasa* is necessary; to what objects it can be applied, and so on. I have touched on this subject in my preface to Kalakuri Gopal Rao's *Apurva Sangha Samskaranamu*.

Then in regard to Vemana as a man of letters, though some justice has been done in your preface to the Vavilla Edition, the matter has to be gone into more thoroughly and the technique of Vemana has to be expounded. He is one of the greatest masters of the Telugu language and an original genius, who has imitated none and whom none could imitate. His very simplicity and naturalness hides a most perfect art.

I shall be in Bangalore by the 1st of May, and as my health is very bad, I don't wish my visit to be made public, as I don't wish either to pay or receive calls. But you may come and discuss with me during the 1st week of May, if it is convenient.

I should add that Vemana's popularity in the Tamil and Kannada countries, as revealed by the frequency with which his sayings are quoted as proverbs even by those who don't fully understand him, perhaps, should not be omitted. Mr. V.V. Sarma thinks that Vemana founded *mutts* all over South India, that he was held in great esteem in Tanjore, as is evidenced by the fact that the only authentic picture of Vemana is found in the Tanjore Palace Library.

Perhaps, his vogue at the Palace may be due to his reputation as a possessor of the *hema taraka vidya*, namely, the art of transmuting ordinary metals into gold. I don't mean to say that Vemana pretended to know this art but superstitious people attributed that gift to many *yogis*. You must have, heard of the Scrakaya Swami of Narayanavaram. People imagined that he was able to produce gold by magic or science, if you like, though the dear old man never gave any reason for anybody to think so. In all probability, what Vemana meant in that verse was that money is necessary for earthly happiness.

Then you must deal with Vemana's philosophy of the female sex, The way he decried women has to be described, explained from the point of view of the prevailing Hindu ideas on the subject, and severely criticised. As a matter of fact, the view that woman is essentially the sinner and the temptress is a very primitive belief found in almost all religions. And perhaps a few words may be appropriate on the history of this opinion.

You must write the essays out in full and write and re-write until your book will be as much literature as Vemana himself.

With best regards,

Yours sincerely,
C. R. REDDY

P. S.: Please keep my visit to Bangalore confidential.

R. Anantakrishna Sarma Esq.
Telugu Pandit, Maharajah's College
Weavers' Lines
Mysore

Camp: 17, Viviani Road
Richard Town
Bangalore
8th May 1928

My dear Sarma garu,

You can see me here between the 12th and the 15th any time between 3 and 4–30 p.m. But I don't think it worth the trouble and the railway journey and all that. I have not been either paying or receiving visits as I wish to take complete rest under medical advice. Whatever there is to be discussed about Vemana I shall communicate in writing.

I hope you have started on your work in right earnest. This is a myth making country, we being mostly the illegitimate children of Vyasa who never had any legitimate issue and our capacity for making *Puranas* is deplorably great. So I would advise you to be very careful in receiving all the stories and legends of Vemana current at *Katarupalli* and other places. If there are any interesting stories they might be put into an appendix as *Vemana gadhalu* and may be left at that. At *Katarupalli* over the *samadhi* of Vemana they sacrifice every year in his honour even buffaloes. Such is the ironic fate that has overtaken Vemana who preached against *vigraharadhanam* and rites and rituals. Hindu society like a deceased organ converts even wholesome food into the substance of its own malady.

With best regards,

Yours sincerely,
C. R. REDDY

R. Anantakrishna Sarma garu
Weavers' Lines
Mysore

Camp : 17, Viviani Road
Richard Town
Bangalore
12th May, 1928

Dear Sarma garu,

Your letter of the 9th instant. Vemana's picture appears in Vanguri Subba Rao's "Life of Vemana" which you ought to read. Some time ago I discovered the fact that this picture has been widely current in some of the *Bazaar* editions also. Vanguri Subba Rao's book is one of the most important contributions to the subject of Vemana. As regards Kural you need not worry about it very much but if there are any points of contact in the application of ethical principles to Hindu social customs, life or religion they may be dealt with.

By a moralist we do not mean a person who preaches good conduct like Potana but one who goes deep into the root of the matter, examine all accepted principles from some supreme standard, judges them and applies the highest categories he has thus discovered to current life and religion. That is why while Potana is only a preacher, Vemana is in the truest sense of the term a moralist. I was under the impression that Thiruvalluvar was a moralist. But from what you say I half suspect that he was a goody goody, preachy preachy sort of fellow.

Probably the present secretary of the Tanjore Palace Library is ignorant of the existence of Vemana's picture in the library. When I visited Tanjore I was shown a picture myself and though I do not know whether it was genuine or not it was the original from which all the other current pictures have been derived. The secretary who was there some ten years ago told me it was authentic and pointed out that there was a legend of Vemana having travelled in the southern districts also establishing disciples and *mutts*. But being a confirmed anti-Vyasa I do not believe it, as evidences of this kind are very untrustworthy. The only fact about that picture

is that it has been regarded as genuine and widely copied. As it is reproduced in Vanguri Subba Rao's book you need not trouble that secretary with further correspondence.

About Vemana's alchemy you can form your own conclusions. It will interest you to know that recently a physicist of Japan was able to convert an atom of mercury into an atom of gold. But the point of interest here is not the scientific possibility whether our *sanyasi* pretenders are able to transmute at all and transmute in such large quantities.

Yours sincerely,

C. R. REDDY

R. Ananthakrishna Sarma garu
Weavers' Lines
Mysore

* * *

Camp : 17, Viviani Road
Richard Town
Bangalore
4th June, 1928

Dear Sarma garu,

If you have any views on the sociology of *Swayamvaram* you ought to publish them so that all sides of the question may be thrashed out.

As I told you before I do not know anything about Kural. If there are any points of contact, critical or constructive between Vemana and Tiruvalluvar you may bring them out; otherwise you may slur over.

As regards my imitations of Vemana (very poor ones they were) they are, I am glad to say, completely lost. I don't know what became of them and I don't think they are worth the trouble of a search at Chittoor.

Yours sincerely,

C. R. REDDY

Camp : 17, Viviani Road
Richard Town
Bangalore
4th June, 1928

Dear Sarma garu,

You know that during my Mysore days I kept a carriage and horse and we had a very good Mahomedan driver. He is sure to be known to some of the College peons. Can you kindly find out his whereabouts and address and let me know? His wife was a great favourite of my daughter and my daughter would be glad to see her before she leaves Bangalore which will be in a couple of weeks.

Excuse trouble.

Yours sincerely,
C. R. REDDY

R. Anantakrishna Sarma garu
Weavers' Lines
Mysore

* * *

Andhra University
Bezwada
5th July, 1928

My dear Sarma garu,

We are all here and thank you very much for the appreciative terms in which you have referred to my niece. Unfortunately our health did not permit of our being as sociable as we would have liked to have been.

I hope your lectures are now ready or are taking shape vigorously. I want them to be delivered during the *Dasara* and in probability the place will be Cocanada.

And when you come this way kindly give a look at us in Bezwada.

With best regards.

Yours sincerely,
C. R. REDDY

R. Anantakrishna Sarma Esq.
Weavers' Lines
Mysore

Andhra University
Bezwada
Dated : 6th November, 1928

My dear Anantakrishna Sarma,

Many thanks for your kind letter, I understand your Vemana Lectures were a great success, which is no surprise to me. All the same, herewith my congratulations.

Please touch up the manuscripts and send it by registered post to the Registrar of the Andhra University. I want to have it brought out as a University Publication. We are too poor to offer you any terms. I hope you will present the manuscripts to the University.

